# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 14, జనవరి 2025 | 16 పేజీలు


## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్ట్



హైదారాబాద్ లో అదుపులోకి తీసుకున్న కరీంనగర్ పోలీసులు

2లో..

## 100కోట్లతో రాజన్న సత్రాన్ని నూతన హంగులతో నిర్మిస్తాం



16లో..















అధికారిక సమావేశంలో

## ఇదేం పద్ధతి



2లో..

కౌశిక్ రెడ్డి రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకోవాలి

జగిత్యాల నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యం

ఎమ్మెల్యే సంజయ్ కుమార్













# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్ట్

## హైదారాబాద్ లో అదుపులోకి తీసుకున్న కరీంనగర్ పోలీసులు..

### కౌశిక్ రెడ్డి పై మల్టిపుల్ కంప్లైంట్స్

**కరీంనగర్ ప్రతినిధి,ప్రభాతవార్త:**
బిఆర్ఎస్ పార్టీకి చెందిన హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నీ సోమవారం హైదారాబాద్ లో కరీంనగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.హైదారాబాద్ జూబ్లిహిల్స్ లో ఓ ప్రైవేట్ ఛానల్ లో ఇంటర్వ్యూ ముగించుకొని వస్తున్న క్రమంలో కరీంనగర్ టౌన్ ఎసిపి వెంకటస్వామి ఆధ్వర్యంలో కౌశిక్ రెడ్డినీ అరెస్ట్ చేసి కరీంనగర్ కోర్టుకు తరలించారు.ఆదివారం ఉమ్మడి కరీంనగర్ అధికారిక సమావేశంలో జరిగిన ఘటన విషయంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన పిర్యాదు మేరకు కౌశిక్ రెడ్డినీ అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది.. అధికారిక సమావేశంలో ఉమ్మడి జిల్లా అధికారులతో పాటు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.సమావేశంలో ప్రతి ఒక్కరూ మాట్లాడుతూ వారి నియోజక వర్గాల్లో ఉన్న సమస్యలు,అభివృద్ధి చర్చిస్తున్నారు.అదే క్రమంలో జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతున్న సమయంలో కౌశిక్ రెడ్డి అడ్డుపడి నీది ఏ పార్టీ, ఎవరు నువ్వు అంటూ విమర్శించారు..ఒక దశలో సంజయ్ చేతిని కౌశిక్ రెడ్డి తోసేశారు.కౌశిక్ రెడ్డి పరుష పదజాలం వాడటంతో గొడవ పెద్దదై పరస్పరం తోసుకునే స్థాయికి చేరింది. అనూహ్య పరిణామానికి వేదికపై ఉన్న మంత్రులతో పాటు ప్రజాప్రతినిధులు,ఉమ్మడి జిల్లా అధికారులు సైతం నిర్ఘాంతపోయారు.అక్కడే పక్కనే ఉన్న రామగుండం, పెద్దపల్లి ఎమ్మెల్యేలు మక్కాన్ సింగ్,విజయ రమణారావులు వారించే యత్నం చేసినా కౌశిక్ రెడ్డి వినలేదు.ఎవరు సర్దిచెప్పిన వినకుండా, కౌశిక్ రెడ్డి వినకుండా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశాడు.దీంతో పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ఆ రోజు పోలీసులు అతన్ని బయటకు తీసుకెళ్లారు..కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఎమ్మెల్యే సంజయ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కౌశిక్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

**కౌశిక్ రెడ్డి పై మల్టిపుల్ కంప్లైంట్స్ :**
ఈ ఘటనపై మొదట ఆదివారం తన పట్ల కూడా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దురుసుగా ప్రవర్తించారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లేశం కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చాడు. ఆ తర్వాత అధికారిక సమావేశంలో గందరగోళం, పక్కదారి పట్టించారని కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్ ఫిర్యాదు చేశారు.మరి కొంతమంది కూడా ఈ విషయంపై పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. అదేవిధంగా సోమవారం స్పీకర్ నీ కలిసి పిర్యాదు చేసిన అనంతరం కరీంనగర్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఎమ్మెల్యే సంజయ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కౌశిక్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు,అరెస్ట్ చేశారు.. ఈ కేసుల నేపథ్యంలోనే పాడి కౌశిక్ రెడ్డిని ఇ వాళ జూబ్లీహిల్స్ అరెస్టు చేశారు.కౌశిక్ రెడ్డి పై వచ్చిన అన్ని ఫిర్యాదులో వేర్వేరుగా పోలీసులు కేసు నమోదు చేసే అవకాశం లేకపోలేదు.. భారీ భద్రతతో కరీంనగర్ తరలింపు: ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నీ హైదారాబాద్ లో అదుపులోకి తీసుకున్న భారీ భద్రత నడుమ కరీంనగర్ కోర్టుకు తరలించారు..ఏక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు...





## అధికారిక సమావేశంలో ఇదేం పద్ధతి





**కరీంనగర్,ప్రభాతవార్త:**
అధికారిక సమావేశంలో ఇదేం పద్ధతి అని,ప్రజస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛగా మాట్లాడే హక్కు ఉంటుందని జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు..ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో అధికారిక సమావేశంలో జరిగిన ఘటనపై ఆయన సోమవారం కరీంనగర్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశాడు.ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గ ప్రజలు తనని ఎమ్మెల్యేగా గెలిపించారని తెలిపారు.ఎన్నికల సమయంలో వేరే పార్టీ టికెట్ తో పోటీ చేశానని, అనంతరం నియోజక వర్గం అభివృద్ధిలో భాగంగా మాత్రమే పార్టీ మారినట్లు స్పష్టం చేశారు.నియోజకవర్గ ప్రజలు తనను ఎన్నికల్లో గెలిపించి రెండవసారి అవకాశం కల్పించారన్నారు.ప్రజల రుణం తీర్చుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని స్పష్టం చేశారు..నియోజకవర్గం అభివృద్ధి పరచాలనే ఉద్దేశ్యంతో మాత్రమే ముందుకు సాగుతున్నట్లు చెప్పారు.అదే క్రమంలో ఆదివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధికారిక సమావేశం జరిగిందన్నారు..అందులో భాగంగా తాను జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి,సమస్యల పరిష్కారం కోసం మాట్లాడుతున్న క్రమంలో బిఆర్ యస్ హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ దుర్భాషలడినట్లు వివరించారు. తనను సమావేశంలో మాట్లాడనివ్వకుండా అడ్డుకొని దురుసుగా మాట్లాడుతూ,చేతులతో త్రోసివేస్తూ కౌశిక్ రెడ్డి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినట్లు తెలిపారు.ఈ ఘటనపై స్పీకర్ కి కూడా పిర్యాదు చేసినట్లు చెప్పారు.తన ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే విధంగా వ్యవహరించిన కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కరీంనగర్ పోలీసు స్టేషన్ లో కంప్లైంట్ ఇచ్చినట్లు వెల్లడించారు.తోటి ఎమ్మెల్యేను అని కూడా చూడకుండా కౌశిక్ రెడ్డి వ్యవహరించిన తీరు బాధాకరమని అన్నారు.ఇప్పటికైనా కౌశిక్ రెడ్డి తన ప్రవర్తన మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,సూడ ఛైర్మెన్ నరేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే అరేపల్లి మోహన్,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..

## సామాజిక బాధ్యతలు మరవద్దు..

### వాల్మీకి ఆవాస పూర్వ విద్యార్థుల సమావేశం లో క్షేత్ర సేవా ప్రముఖ్ శేఖర్ జీ




జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: వాల్మీకి ఆవాసం సేవా భారతి ద్వారా సంస్కారం పొంది జీవితాల్లో స్థిరపడ్డ పూర్వ విద్యార్థులు తమ వంతు బాధ్యతగా సమాజానికి సేవ చేయాలని ఆర్ఎస్ఎస్ క్షేత్ర సేవా ప్రముఖ్ ఎక్కా చంద్రశేఖర్ జి అన్నారు. జగిత్యాల వాల్మీకి ఆవాసం సేవా భారతి పూర్వ విద్యార్థుల సమావేశం వాల్మీకి ఆవాస ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎక్కా చంద్రశేఖర్ జి మాట్లాడుతూ 32 సంవత్సరాల క్రితం ప్రారంభించబడిన వాల్మీకి ఆవాసం ఎంతోమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు. ఆవాసంలో నేర్చుకున్న క్రమశిక్షణ, సంస్కారం, కుటుంబ భావన ఇక్కడి విద్యార్థుల వ్యక్తిగత జీవితాల్లో ఎంతో ప్రభావం చూపిస్తుందన్నారు. సమాజంలోని పెద్దల సహకారంతో ఆవాసంలో చదివి జీవితాల్లో స్థిరపడిన ప్రతి విద్యార్థి సామాజిక బాధ్యతలు మరువకుండా తమ వంతుగా సమాజానికి సేవ చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం సందర్భంగా చాలా కాలం తర్వాత కలుసుకున్న విద్యార్థులు ఆవాసంతో తమ అనుబంధాన్ని గుర్తు చేసుకొని భావోద్వేగానికి గురయ్యారు. తమకు పునర్జన్మ ప్రసాదించిన తల్లిలాంటి ఆవాసానికి ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర సేవా భారతి ఆవాసాల ప్రముఖ్ బూర్గుల రామాచారి, ఆవాస అధ్యక్ష, కార్యదర్శులు జీడిగే పురుషోత్తం, మదన్మోహన్ రావు ఆవాస కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## భోగి సందర్భంగా ఆకట్టుకున్న ముత్యాల ముగ్గులు

**రామగిరి ప్రభాతవార్త**



మండలంలో భోగి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు.సంక్రాంతికి ఒకరోజు ముందు ఈ భోగి వేడుకలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న విషయం తెలిసిందే. మండలంలోని ఆయా గ్రామాలతో పాటు నాగేపల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో భోగి పండుగను పురస్కరించుకొని యువతులు ముత్యాల ముగ్గులు, రంగవల్లిలు, సంక్రాంతి పండగ విశిష్టతను తెలిపే విధంగా ముగ్గులను వేసుకొని ఈ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. అదేవిధంగా తమ తమ ఇండ్ల ముందు ఆవు పేడతో కల్లాపి చల్లి దానిపై యువతులు రంగురంగుల హరివిల్లు ముగ్గులను వేశారు. ముగ్గుల మధ్యలో ఆవు పేడతో గొబ్బెమ్మను చేసి అందులో నవధాన్యాలతో పాటు గడ్డి తో పాటు పలు వాటిని వేయడం జరిగింది. కొన్నిచోట్ల తెల్లవారుజామునే లేచి భోగి మంటలు వెలిగించారు. ఈ ధనుర్మాసంలో 30 రోజులపాటు ఇంటిముందు గొబ్బెమ్మలు పెడతారు. ఈ వేడుకల్లో చిన్న పెద్ద తారతమ్యం లేకుండా వేడుకలను నిర్వహించుకున్నారు.

## శ్రీనివాసులు సేవా ట్రస్ట్ పోస్టర్ ఆవిష్కరణ



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**
తెలంగాణ శ్రీనివాసుల సేవా ట్రస్ట్ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో ఈ నెల 19 ఆదివారం రోజున రెడ్డి ఫంక్షన్ హాల్, కరీంనగర్ రోడ్ జగిత్యాల లో జరుగు తలసేమియా బాధిత పిల్లల కై ఏర్పాటు చేసిన మెగా రక్తదాన కార్యక్రమ పోస్టర్ ను ఈ రోజు ప్రభుత్వ విప్ మరియు వేములవాడ శాసన సభ్యులు గౌరవనీయులైన అది శ్రీనివాస్ గారి చేతుల మీదుగా ఆవిష్కరించబడింది. ఇట్టి కార్యక్రమం లో రాజేశుని శ్రీనివాస్, తిళీ। అఫ్ పోలీసు జగిత్యాల, పిట్టల శ్రీనివాస్ రాఘవపట్నం, గుండి శ్రీనివాస్ శర్మ ధర్మపురి , పాత శ్రీనివాస్ లు మరియు తదితర శ్రీనివాసులు పాల్గొన్నారు.

# శాత్రాజుపల్లి గ్రామాన్ని తిరిగి గ్రామపంచాయతీగా మార్చండి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు గ్రామస్తుల వినతి**

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



వేములవాడ మున్సిపల్ లో విలీనమైన శాత్రాజుపల్లి గ్రామాన్ని గతంలో (2019)లో గ్రామ సభ, పాలక వర్గం తీర్మాణం ముందు చూపు లేకుండా బలవంతంగా ఏకపక్ష నిర్ణయంతో వేములవాడ మున్సిపల్ లో శాత్రాజుపల్లి గ్రామాన్ని విలీనం చేశారని, విలీనాన్ని వెంటనే రద్దుపరిచి తిరిగి గ్రామపం చాయతీగా మార్చాలని ప్రభుత్వ విప్, వేముల వాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు గ్రామస్తులు సోమవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామ స్తులమంతా గతంలో విలీనాన్ని తప్పుపడుతూ హైకోర్టును ఆశ్రయిం చిన ఫలితం లేకుండా పోయిందని, వీలినమైనప్పటి నుండి గ్రామ అభివృద్ధి కుంటుపడిందని, అలాగే గ్రామంలో ప్రధానంగా బహుజను లందరూ కూలి పని చేసుకొని, జీవించే కుటుంబాలకు ఎలాంటి ఉపాధి (ఉపాధి హామి పథకం) లేకుండా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇంటి పన్ను, నల్లా పన్ను, రిజిస్ట్రేషన్ పన్నులు, ఇంటి నిర్మాణ అనుమతులు తదితర గ్రామ ప్రజలపై అధిక ఆర్థిక భారం పడుతుందని, వేములవాడ మున్సిపల్ శాత్రాజుపల్లికి దూరంగా ఉండటం వలన ఏ చిన్న పనికైన వేములవాడకు రావడం ప్రజలకు భారంగా మారిందని, 2023 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో శాత్రాజుపల్లి గ్రామానికి వచ్చినప్పుడు బస్టాండు ఆవరణలో మీరు మాట్లాడి నేను గెలిచిన తరువాత మీ గ్రామాన్ని తిరిగి గ్రామ పంచాయితీగా ఏర్పాటు చేసిస్తానని గ్రామ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఆది శ్రీనివాస్ కు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గుడిసె మనోజ్ కుమార్, గుడిసె సదానందం, మ్యాకల శ్రీనివాస్, సంతోష్ రెడ్డి, పాశం కిషన్, బూర గణేష్, ఇబ్రహీం, గుడిసె అనిల్, దోమకొండ మహేందర్, మేకల శ్రీనివాస్, మల్లనల్ల సతీష్ రెడ్డి, గుడిసె దాసు, గుడిసె హరీష్, గుడిసె తిరుపతి, గుడిసె నర్సయ్య, మిట్టపల్లి అనిల్ రెడ్డి, రాచర్ల ఎల్లయ్య, లింగంపల్లి లక్ష్మిరాజం తదితరులు పాల్గొన్నారు.

# ఖనిలో విషాదం

- **లారీని ఢీకొట్టిన కారు**
- **తండ్రితోపాటు చిన్నారి మృతి**
- **మరో ముగ్గురికి తీవ్ర గాయాలు**
- **నిర్లక్ష్యంగా పార్కింగ్ చేసిన లారీ డ్రైవర్‌పై కేసు**

గోదావరిఖని, ప్రభాతవార్త:





గోదావరిఖనిలో సోమవారం వేకువజామున జరిగిన రోడ్డు ప్రమాదంతో పట్టణంలో విషాదం నెలకొంది. అజాగ్రత్తగా రోడ్డుపై పార్కింగ్ చేసున్న లారీని కారు ఢీకొట్టడంతో తండ్రి, అతని 11 నెలల కుమారుడు మృతి చెందాడు. ఈ ఘటన వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం సమీపంలో జరిగింది. ఈ రోడ్డు ప్రమాదంలో గోదా వరిఖని అంబేద్కర్ నగర్‌కు చెందిన సింగరేణి ఉద్యోగి గిన్నరపు సతీష్ (32), అతని 11 నెలల కుమారుడు నవీష్ మృతి చెందారు. గోదావరిఖని వన్‌టౌన్ సిఐ ఇంద్రసేనా రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సింగరేణి జిడికె 11వ గనిలో విధులు నిర్వహిస్తున్న గిన్నరపు సతీష్, అతని భార్య కీర్తి, అతని కుమారుడు నవీష్, సతీష్ బావ్మ ైటింక్లయిన్‌కాలనీకి చెందిన సింగరేణి ఉద్యోగి ఆత్కూరి సతీష్, అతని భార్య అనూష కలిసి ఆత్కూరి సతీష్‌కు చెందిన టిఎస్ 09 ఈజి 5454 నెంబరు గల స్విఫ్ట్ కారులో గిన్నారపు సతీష్‌కు వరుసకు సోదర్కుడెన కిన్నెర చందుకు పాప పుట్టడంతో హైదరాబాద్‌కు చూసేందుకు వెళ్లారు. తిరిగి ఆదివారం రాత్రి 11 గంటలకు తిరిగి వస్తున్న క్రమంలో కార్‌ను గిన్నారపు సతీష్ నడుపుతుండగా, ముందు సీట్‌లో సతీష్ బావ ఆత్కూరి సతీష్ కూర్చోగా, వెనక సీట్‌లో గిన్నారపు సతీష్ భార్య కీర్తి, కుమారుడు నవీష్, ఆత్కూరి సతీష్ భార్య అనూషలు కూర్చున్నారు. సోమవారం తెల్లవారు జామున 3 గంటలకు గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలోని రోడ్డు వద్దకు చేరుకున్నారు. ఈ సమయంలో క్యాంపు కార్యాలయం రోడ్డు నుంచి డివైడర్ వైపు కుక్క అడ్డుగా వచ్చింది. ఈ సమయంలో కారు నడుపుతున్న సతీష్ ఒక్కసారిగా కారును ఎడమ వైపునకు తిప్పాడు. ఆ సమయంలో ఎలాంటి హెచ్చరికలు, పార్కింగ్ క్లెట్లు వేయకుండా ఆగి ఉన్న ఎంహెచ్ 49 ఎటి 8225 నంబర్ గల ఉప్పు బస్తాల లారీని బలంగా ఢీకొట్టింది. దీంతో కారు నడుపుతున్న సతీష్ తలకు బలమైన గాయాలయ్యాయి. వెనకాల కూర్చున్న సతీష్ కుమారుడు నవీష్‌కు సైతం బలమైన గాయాలయ్యాయి. దీంతో స్థానికుల సమాచారం మేరకు 108 అంబులెన్సులో అందరినీ గోదావరిఖని ప్రభుత్వ తరలించగా చికిత్స పొందుతూ గిన్నరపు సతీష్, అతని కుమారుడు నవీష్‌లు మృతి చెందారు. తీవ్ర గాయాల పాలైన ఆత్కూరి సతీష్, అనూష, గిన్నరపు కీర్తిలను మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. మృతిని సోదరుడు అంబేద్కర్ నగర్‌కు చెందిన ఉదయ్ ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్‌పై 125(ఎ), 106 బిఎన్ఎస్ ప్రకారం కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. అనంతరం మృతులకు ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాలను బంధువులకు అప్పగించారు. రోడ్లపై ఎలాంటి హెచ్చరికలు లేకుండా ఎలాంటి వాహనమైన పార్కింగ్ చేయరాదని, పార్కింగ్ చేస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని సిఐ ఇంద్రసేనా రెడ్డి హెచ్చరించారు. కాగా, రోడ్డు ప్రమాదంలో తండ్రి, అతని కుమారుడు 11 నెలల బాలుడు మృతి చెందడంతో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆసుపత్రి వద్ద కుటుంబ సభ్యులు, బంధువుల రోధనలు మిన్నంటాయి.

## క్రిటికల్ మినరల్స్‌పై సమావేశం


యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



విజ్ఞాన దినోత్సవం నిర్వహణను దృష్టిలో పెట్టుకొని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రిటికల్ మినరల్స్, ఇండియన్ మినరల్స్, ఓపెన్‌కాస్ట్ మైన్ రిహాబిలిటేషన్‌లో సింగరేణి వరల్డ్ బెస్ట్ ప్రాక్టీసెస్ అవకాశంపై ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఆస్ట్రేలియా మెల్బోర్న్‌లోని మోనాష్ విశ్వవిద్యాలయం ఫ్యాకల్టీ ప్రొఫెసర్ మోహన్ యెలిసెట్టి ఆర్జీ రీజియన్ ఉన్నతాధికారులతో సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. క్లిష్టమైన ఖనిజాల ప్రపంచ దృశ్యం, భారతీయ దృశ్యం, ఓపెన్ కాస్ట్ గని పునరావాసాల్లో సింగరేణి ప్రపంచ ఉత్తమ విధానాలకు అవకాశం అనే అంశంపై వివరించారు. ఈ సమావేశంలో జిఎంలు బి.వెంకటయ్య, ఎన్.సుధాకర్ రావు, కె.వెంకటేశ్వర్లు, డి.లలిత్ కుమార్, జిఎం రెస్క్యూ కె.శ్రీనివాస్ రెడ్డి, అన్ని ఏరియాల ఎజిఎంలు, ఎస్ఓటూజిఎంలు, ప్రాజెక్ట్ అధికారులు, రక్షణాధికారులు, ఏజంట్లు, మేనేజర్లు, ఎంవిటిసి మేనేజర్లు, పర్యావరణ అధికారులు తదితరులున్నారు.

## అంగరంగ వైభవంగా గోదాదేవి కల్యాణ మహోత్సవం

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం మల్కపేట శ్రీ రామాలయంలో సోమవారం ఆరుద్ర నక్షత్రం పౌర్ణమి సందర్భంగా శ్రీ గోదాదేవి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. వేద మంత్రాల సాక్షిగా కల్యాణాన్ని చేపట్టారు. ఈ వేడుకల్లో బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మినర్సింహ రావు సునీల దంపతులు పాల్గొని అమ్మవారి కల్యాణాన్ని అర్చకుల వేదమంత్రాల సాక్షిగా జరిపించారు. ఈ వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తజనం పాల్గొని కల్యాణాన్ని తిలకించారు. అనంతరం స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డెయిరీ చైర్మన్ రాజేశ్వర రావు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, నాయకులు ఆర మహేందర్, బొజ్జ మల్లేశం, వంగపల్లి శ్రీనివాస్, ప్రవీణ్, శివతేజ రావు తదితరులున్నారు.




## యువకుడు ఆత్మహత్య

కాల్వశ్రీరాంపూర్ ప్రభాతవార్త:



ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని కూనారం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు మృతుని కుటుంబ సభ్యులు చెప్పిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన దొమ్మటి ప్రసన్నకుమార్ 18 హనుమకొండ మేధా జూనియర్ కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం హాస్టల్లో ఉంటూ చదువుతున్నాడు. ప్రసన్న కుమార్ కు చదువు పైమక్కువలేక హాస్టల్లో ఉండడం ఇష్టం లేక సోమవారం తన ఇంటిలో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు వచ్చి చూసేసరికి ప్రసన్నకుమార్ ఇంటిలో ఫ్యానుకు ఉరివేసుకొని మృతి చెందాడు. ఈ విషయంపై మృతుని తండ్రి రాజేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్ చేస్తున్నట్లు ఎస్ఐ వేంకటేష్ తెలిపారు.

## రేషన్ బియ్యం పట్టివేత


గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామ శివారులో స్కూటీపై అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని సోమవారము పట్టుకున్నట్లు ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా కొత్తపల్లి గ్రామానికి చెందిన మురికి శ్రీనివాస్, రాజుపేట గ్రామానికి చెందిన డీటి స్వామిలు రేషన్ బియ్యాన్ని స్కూటీపై అక్రమంగా రవాణా చేస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. దాదాపు 100 కిలోల రేషన్ బియ్యంతో పాటు, రవాణా చేస్తున్న స్కూటీ ని సీజ్ చేసి ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ పేర్కొన్నారు.

## ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురైన బాలుడు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:




పట్టణంలోని జవహర్ రోడ్డులో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న ఆర్యన్ అనే బాలుడు విద్యుత్ షాక్ కు గురైన సంఘటన సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానిక జవహర్ రోడ్డులోని ఓ అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న రాజు, లావణ్య దంపతులకు ఆర్యన్ (2) అనే కుమారుడు ఉన్నాడు. సోమవారం ఉదయం దాబాపైకి ఎక్కుతుండగా పక్కనే ఉన్న విద్యుత్ తీగలకు ప్రమాదవశాత్తు చేయి తగలడంతో విద్యుత్ షాక్ తగిలి తీవ్రంగా గాయ పడ్డాడు. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే బాలుడిని స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

## ఐఎఫ్‌టియుల విలీన సభను జయప్రదం చేయండి

**- జిల్లా ప్రధాన కార్యదర్శి బి.అశోక్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ఈ నెల 18న కొత్తగూడెంలో రెండు ఐఎఫ్‌టియు విప్లవ సంస్థల విలీన సభను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.అశోక్ పిలుపునిచ్చారు. యైటింక్లయిన్‌కాలనీలో ఐఎఫ్‌టియు విలీన సభ పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దిష్ట రాజకీయ లక్ష్యం కలిగిన స్పష్టమైన విధానాలతో బలమైన విప్లవ కార్మికోద్యమ నిర్మాణం విస్తరణకై ఐఎఫ్‌టియు కృషి చేసిందని అన్నారు. ఈ క్రమంలో కార్మికుల సమస్యలపై సుదీర్ఘ ఉద్యమాలు నడిపిందని, చారిత్రక పోరాటాలు చేసిందని, అనేక విజయాలు సాధించిందని, త్యాగపూరిత సంస్థగా ఎదుగుతూ అవేష కార్మికుల అభిమానం పొందేందని ఐఎఫ్‌టియు కార్మిక వర్గంలో బలమైన ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని అన్నారు. నాలుగు దశాబ్దాలుగా కార్మికులకు నాయకత్వం వహిస్తూ బలమైన విప్లవ కార్మికోద్యమం నిర్మాణానికి కృషి చేసిందని అన్నారు. ఈ క్రమంలో ఈ నెల 18న కొత్తగూడెంలో రెండు ఐఎఫ్‌టియు విప్లవ సంస్థల ఐక్యత సభను నిర్వహిస్తున్న సందర్భంగా అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జి.స్వామి, కె.రాపేశ్వరీ, ఆర్.మధునమ్మ, అక్కపాక రాయమల్లు, జి.కొము రమ్మ, ఎ.నరేష్, రాణి, లక్ష్మి, రజిత తదిత రులున్నారు.



# బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభ లను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే సిపిఐ జాతీయ నేత చాడ వెంకటరెడ్డి, ఏఐటీయూసీ బీడీ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు బీడీ కార్మికులకు పిలుపునిచ్చారు సోమవారం రోజున బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం సమావేశం జగిత్యాల జిల్లా కోరుట్ల డివిజన్ కేంద్రంలోని సి ప్రభాకర్ భవన్ లో జరిగింది. ముందుగా బీడీ వర్కర్స్ ఫెడరేషన్ మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం నేతలు మాట్లాడుతూ దివంగత కార్మిక సంఘ జాతీయ నేత శ్రీ ప్రభాకర్ స్థాపించిన బీడీ కార్మిక సంఘం పుట్టిన కోరుట్ల లోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మహాసభలు జరగటం కార్మిక వర్గ చైతన్యం నాకు ప్రతిరూపమన్నారు 100 ఏళ్ల చరిత్ర కలిగిన బీడీ పరిశ్రమలో ఆరు లక్షల మంది బీడీ కార్మికులు తెలంగాణ ఉమ్మడి జిల్లాల్లో తన యొక్క సమస్యలు ఎదుర్కొంటున్న సందర్భం లో ఈ మహాసభలు జరగటం అనేక చర్చలు జరుపుటకు నిలయముగా పేర్కొన్నారు ప్రధానంగా బీడీ పరిశ్రమపై ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం ఒక్క పైసా కూడా బడ్జెట్ కేటాయించ లేదని మరి ఎందుకు జీఎస్టీ పనులు విధిస్తున్నారని పేర్కొన్నారు ఈ జీఎస్టీని బీడీ పరిశ్రమపై రద్దు చేయాలని బీడీ కార్మికుల కనీస వేతన చట్టం అమలు చేసి దేశవ్యాప్తంగా ఒకే విధంగా కూలి చెల్లించాలని నెలలో 26 రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా అర్హులైన పేద బీడీ కార్మికులకు ఇల్లు కట్టించి ఇవ్వాలని ఈపీఎఫ్ సంస్థలో బీడీ కార్మికులు రాజీనామా రిటైర్మెంట్ అనంతరం కనీస పెన్షన్ వెయ్యి రూపాయలు నుండి 6000 రూపాయలకు పెంచాలని బీడీ కార్మిక సంక్షేమ పథకాలు గతంలో మాదిరిగా కొనసాగించాలని బీడీ కార్మికుల కూలీ డబ్బు బ్యాంకు ఖాతాలో కాకుండా కార్మికుల చేతికి ఏజెంట్ల ద్వారా ఇవ్వాలని బీడీ కార్మికులకు ఇచ్చే జీవన భృతిని 2016 నుండి 4000 రూపాయలకు పెంచుతామన్న రాష్ట్ర ప్రభుత్వ హామీని అమలు చేయాలని కార్మికులకు అలాగే సొంత స్థలం ఉన్న పేద వారికి ఐదు లక్షల ఆర్థిక సహాయం అందించాలని ప్రతి జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ ఆసుపత్రిని నిర్మించాలని తదితర డిమాండ్ల సాధన కొరకు ఈ మహాసభలలో చర్చించి అమలు చేయు విధంగా తీర్మానాలు చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళ్తామని అలాగే భవిష్యత్తు పోరాటాల కార్యక్రమాలను రూపొందిస్తామని ఈనెల 30 లా కోరుట్లలో భారీ ప్రదర్శన బహిరంగ సభ 31న ప్రతినిధుల మహాసభలు జయప్రదం చేయుటకు కార్మికులు, బీడీ పరిశ్రమ ఆధిపతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ మహాసభలలో ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే శ్రీనివాస్ గారు కోరుట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ గారు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జువాడి నరసింహారావు గారు ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు ఈ సమావేశంలో బీడీ కార్మిక సంఘం ఉమ్మడి ఐదు జిల్లాల నుండి రెండు వేల మంది ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ వరంగల్ మెదక్ ఉమ్మడి ఐదు జిల్లాల నుండి రాష్ట్ర అధ్యక్షులు బి గోవర్ధన్ ఎండి మోలానా ముక్రం కాసిం కె.వి అనసూయ కొక్కుల శాంత కే గోదావరి అజ్జ వేణు అయ్యవార్ల లక్ష్మణ్ తోట బిక్షపతి బత్తిని సదానంద గౌడ్ భానుచందర్ రాష్ట్ర ఇన్చార్జి ఎస్ విలాస్ తదితరులు పాల్గొన్నారు

# కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే పదవి రద్దుచేసి ఎన్నికల్లోపోటీకి అనర్హుడిగా ప్రకటించాలి

**స్పీకర్ కు విజ్ఞప్తి చేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

కోరుట్ల, ప్రభాతవార్త:



జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఇతర అధికారులపై దౌర్జన్యం చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి శాసనసభ సభ్యత్వాన్ని రద్దుచేసి మరే ఎన్నికల్లో పోటీచేయకుండా అనర్హుడిగా ప్రకటించాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న కరీంనగర్ ఉమ్మడి జిల్లా అభివృద్ధి సమీక్ష మండలి సమావేశంలో జగిత్యాల శాసనసభ్యుడు సంజయ్ కుమార్ పై దౌర్జన్యం చేసినటువంటి హుజురాబాద్ఎమ్మెల్యే కు రాజకీయ పరిజ్ఞానం లేదని అతను అభివృద్ధి సమీక్ష మండలి సమావేశంలో శాసనసభ్యులకు మాట్లాడే అవకాశం ఉంటుందని అభివృద్ధిని సమీక్ష చేసే అవకాశం ఉంటుందని కానీ అతను ఏ పార్టీకి చెందిన వ్యక్తి అతనికి మైకెందుకు ఇచ్చారన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను ఉద్దేశించి కౌశిక్ రెడ్డి అనడం దౌర్జన్యం చేయడం అతనికి మైకెందు ఇచ్చారని అనడం విడ్డూరంగా ఉందన్నారు. హుజురాబాద్ శాసనసభ ఉప ఎన్నికల్లో అప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉండి కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచి కోవర్ట్ రాజకీయాలు నేరపి టీఆర్ఎస్ లో ఎమ్మెల్సీ పదవి పొందినటువంటి కౌశిక్ రెడ్డి విషయం ప్రజలందరికీ తెలుసన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం మార్కెట్ కమిటీ చైర్మెన్ పన్నాల అంజిరెడ్డి ఉపాధ్యక్షులు ఎం ఏ నయిం జిల్లా బి సి సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ ఏలేటి మహిపాల్ రెడ్డి జిల్లా మైనారిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎం ఏ వసి ఉర్ రహమాన్ తెడ్డు విజయ్ షకీల్ మాజీ కౌన్సిలర్ సోగ్రాబి కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్ వసుల కృష్ణప్రసాద్ చిట్యాల లక్ష్మి నారాయణ ముక్కెర లింబాద్రి ఎం డి సోహైల్ ఎం డి రియాజ్ ఎం డి వసీద్ ఎం డి అయాజ్ ఎల్లల వెంకట్ రెడ్డి బుస రాజేశ్వర్ సారు సురేష్ సురకంటి సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

మేడిపల్లి, ప్రభాతవార్త:



మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ శ్రీమేదరి లాజర్ ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో సంక్రాతి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి మొదటి బహుమతి పుదారి సాహితీ 5వేలు, కళ్లం రోజా 3వేలు, గాజంగి మనిషా, ఆషాడం స్రవంతి, ఇదుల ప్రత్యుషలు వెయ్యి లను బహుమతులు పొందారు. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మేదరి లాజర్ మాట్లాడుతూ మేడిపెల్లి మహిళ లు అందరూ పెద్ద ఎత్తున పాల్గొనడం సంతోషంగ ఉందని, ఈ కార్యక్రమం చేయడానికి సహకరించినా బొంగోని రాజాగౌడ్, మాజీ సర్పంచ్ దామెర రాజయ్య, మమతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ మాదము వినోద్ యాదవ్,మేడిపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, భీమవరం మండలం కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ మిట్టపెల్లి రాజిరెడ్డి, ఎఎంసి డైరెక్టర్ బల్గము రాజేష్, మాజీ సర్పంచ్ లు ఊరుమడ్ల నర్సయ్య,లైశెట్టి గంగాధర్,అంగడి ఆనంద్, మాజీ ఎంపిటీసీ దాసరి శంకర్ మాజీ ఉపసర్పంచ్ లు మార్గం నర్సారెడ్డి, దామెర మమతా , దామెర రాజయ్య, నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జలంధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు,శ్రీపతి దామోదర్,గడ్డం శ్రీనివాస్ రెడ్డి,వేములవాడ గంగరాజాం, బండారి రమేష్, బద్దం వినయ్ రెడ్డి,దశి రెడ్డి,రెవెల్లి గంగాధర్, మార్గం నవీన్, మతీన్ , పుదారి రవి, ప్రవీణ్, మేదరి రవి, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## కాంపౌండ్ వాల్ నిర్మించాలంటూ వినతి

కోరుట్ల, ప్రభాతవార్త:



పట్టణంలోని హాజీపూర్ రెండవ వార్డ్ లోని ప్రభుత్వ పాఠశాల ఉర్దూ మీడియం కాంపౌండ్ వాల్ మరియు వాష్ రూమ్ కోరుట్ల నియోజకవర్గ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చాలా రోజుల నుండి ఈ సమస్యలను ఎదుర్కొంటున్నారు ఈ ప్రభుత్వ పాఠశాలలో అమ్మాయిలు40 మరియు అబ్బాయిలు39 మొత్తం79 మంది విద్యార్థులు చదువుతున్నారని, పాఠశాల ముగిసిన సమయం తర్వాత లోకల్ అబ్బాయిలు గుట్కా సిగరెట్ బీర్ లో తాగుతూ క్లాస్ రూమ్ లను పాడు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం డైరెక్టర్ అబ్దుల్ వాసిద్, నాయకులు అబ్దుల్ ముస్విత్ తదితరులు పాల్గొన్నారు.

## హోరాహోరీగా ఎంపిఎల్ 8 క్రికెట్ ఫైనల్ మ్యాచ్

మేడిపల్లి, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు నిర్వహించిన ఎంపిఎల్ 8 ఫైనల్ మ్యాచ్ హోరా హోరిగా సాగింది. ఈ ఫైనల్ మ్యాచ్ యువ టీమ్ , లెజెండ్ టీమ్ ల మధ్య జరుగగా ఫైనల్ మ్యాచ్ లో యువ టీం పై 4 పరుగుల తేడాతో లెజెండ్ టీం విజయం సాధించింది. ఈ సందర్భంగా గెలిచిన లెజెండ్ టీమ్ సభ్యులకు గోల్డ్ మెడల్ బహుకరణతో పాటు 5 వేల రూపాయల క్యాష్ మనీ ప్రైజ్ , ఎంపిఎల్ 8 ట్రోఫీని మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి చేపూరి నాగరాజు అందజేశారు. రన్నర్ అప్ గా నిలిచిన యువ టీం కు టీమ్ సభ్యులకు సిల్వర్ మెడల్ తో పాటు 3 వేల రూపాయల క్యాష్ మనీ, రన్నర్ కప్ ను అందజేశారు.ఈ సందర్భంగా ఫైనల్ కు చేరిన రెండు జట్లను అభినందించారు నాయకులు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, టీపీసీసీ గల్ఫ్ కన్వీనర్ నరేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మదం వినోద్ , ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, వైస్ చైర్మన్ మిట్టపల్లి రాజారెడ్డి, డైరెక్టర్ బలగం రాజేష్, మాజీ ఎంపిపి మకిలి ఇజ్రాయిల్ , లాజర్, సీనియర్ నాయకులు నర్సయ్య , శంకర్, రమేష్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, జలంధర్ రెడ్డిటోర్నమెంట్ నిర్వాహకులు మర్రిపెల్లి రాజగౌడ్, చిపిరిశెట్టి లింగారెడ్డి,బండారి నరేష్, తోపారపు గణేష్ , తదితరులు పాల్గొన్నారు..

## నేడు పొలాసలో సుమంగళి నోము

**శ్రీ లలితామాత ఆలయ ఫౌండర్ చైర్మన్ చెల్లం స్వరూజ**

గిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మకర సంక్రాతి పండుగను పురస్కరించుకొని మంగళవారం లక్ష పసుపు కొమ్ముల సుమంగళి నోము కార్యక్రమాన్ని పొలాస ఆలయంలో నిర్వహిస్తున్నామని శ్రీ లలితామాత ఆలయ ఫౌండర్ చైర్మన్ చెల్లం స్వరూప తెలిపారు. జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని 108 శ్రీ చక్ర సహిత లలితామాత ఆలయంలో నేడు మధ్యాహ్నం 3.30 గంటలకు108 మంది మాతలచే సామూహికంగా నిర్వహించే కార్యక్రమం ఎంతో పవిత్రమైందని పెద్ద సంఖ్యలో సుహాషిణిలు, భక్తులు హాజరు కావాలని స్వరూప కోరారు.

# సంస్కృతి మేళవించే పండుగ సంక్రాంతి

**- ఆర్డీవో మధుసూదన్**
**- సీనియర్ సిటీజేన్ల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :



మన సంస్కృతి,సంప్రదాయాల మేళవించే పండుగ సంక్రాంతి అని జగిత్యాల డివిజన్ ఆర్డీవో పి.మధుసూదన్ అన్నారు.తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో అసోసియేషన్ ఆధ్వర్యంలో భోగి,సంక్రాంతి పండుగల సంద ర్భంగా గత వారం రోజులుగా ముగ్గుల పోటీలు, వేగపు నడక,చదరంగం,క్యారం పోటీలు ,వయోవృద్ధుల సంరక్షణ చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించారు. కౌన్సెలింగ్ కేంద్రం ఆవరణలో పోటీల్లో గెలిచిన విజేతలకు ,విశిష్ట సీనియర్ సిటీజెన్లకు,మహిళలకు జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్డీవో చేతుల మీదుగా బహుమతులు అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ నాటి కాలపు ఆత్మీయతలను, అనుబంధాలను పెంచడానికి సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా సంక్రాంతి పండుగ సంబరాలను నిర్వహించడం ఆదర్శనీయమన్నారు.సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల ఆర్డీవో పి.మధుసూదన్,కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి,మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్ లు వయోవృద్ధుల కేసులను సత్వరం పరిష్కరి స్తుండడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, ఐ.సి.ఐ.సి.ఐ.బ్యాంక్ డిప్యూటీ మేనేజర్ శ్రావణి,పబ్లిక్ రిలేషన్స్ మేనేజర్ ఆలేఖ్య,సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షులు పి.సి. హన్మంత రెడ్డి,ఎం.డి. యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.ఆశోక్ రావు,కే ఽ.సత్యనారాయణ,సంయుక్త కార్యదర్శులు దిండిగాల విఠల్,రాజ్ గోపాల చారి,బి.కరుణ, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి జి.రాజ్ మోహన్,మెట్ పల్లి అధ్యక్షుడు వొజ్జల బుచ్చిరెడ్డి,కార్యదర్శి సొడాల కమలాకర్,కోశాధికారి వి.ప్రభాకర్ రావు,ఉపాధ్యక్షుడు ఎం.స్వామి, ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,మల్యాల అధ్యక్షుడు దేవా రెడ్డి,మేడిపల్లి అధ్యక్షుడు గోవర్ధన్ రావు,కథలపూర్ అధ్యక్షుడు విద్యాసాగర్ రావు,కార్యదర్శి అల్లూరి బాపు రెడ్డి, మహిళా జేఏసి నాయకురాళ్లు గంగం జలజ,సింగం పద్మ,బక్కశెట్టి లక్ష్మి, సీనియర్ సిటీజేన్స్ నాయకురాళ్లు విజయలక్ష్మి,దేవేంద్రమ్మ, మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ శ్రీనివాసుల సేవా ట్రస్ట్

**–జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో రక్తదాన పోస్టర్ విడుదల**

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



ఆదివారం రోజున తెలంగాణ శ్రీనివాసుల సేవా ట్రస్ట్ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో రెడ్డి ఫంక్షన్ హాల్, కరీంనగర్ రోడ్ జగిత్యాల లో జరుగు తలసేమియా బాధిత పిల్లల కై ఏర్పాటు చేసిన మెగా రక్తదాన కార్యక్రమ పోస్టర్ ను ఈ రోజు ప్రభుత్వ విప్ మరియు వేములవాడ శాసన సభ్యులు గౌరవనీయులైన అది శ్రీనివాస్ గారి చేతుల మీదుగా ఆవిష్కరించబడింది. ఇట్టి కార్యక్రమం లో రాజేశుని శ్రీనివాస్, ఎఎస్ఐ అఫ్ పోలీసు జగిత్యాల, పిట్టల శ్రీనివాస్ రాఘవపట్నం, గుండి శ్రీనివాస్ శర్మ ధర్మపురి , పాత శ్రీనివాస్ లు మరియు తదితర శ్రీనివాసులు పాల్గొన్నారు.

## పట్టణం లో అభయాంజనేయ స్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా శివ ముక్కోటి అభిషేక వేడుకలు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జిల్లా కేంద్రంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా శివ ముక్కోటి అభిషేక వేడుకలు ఘనంగా జరిగాయి. పుష్యమాసం భోగి ఆరుద్ర నక్షత్రం సోమవారం తో కూడిన పౌర్ణమి రావడం వల్ల ఈరోజును శివ ముక్కోటిగా పిలుస్తారు. శ్రీ అభయాంజనేయ స్వామి ఉత్సవ మూర్తికి, ఫల, పంచామృత అభిషేకం జరిపారు. ఒకవైపు మాతలు, హనుమాన్ చాలీసా పారాయణం చేస్తుంటే, మరోవైపు అర్చకులు అభిషేకం జరిపారు. తీర్థ ప్రసాద అనంతరం అన్న ప్రసాదం అందించారు. ఈనాటి కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బట్టు సుధాకర్, కొత్త మోహన్, గుడి కందుల శ్రీనివాస్, సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం,అనంతుల ప్రేమ్ కుమార్, కొత్తపెల్లి శ్రీనివాస్, కొత్తపెల్లి నాగభూషణం, వీరభత్తిని శ్రీనివాస్, ముసిపట్ల లక్ష్మీనారాయణ, కే ఎల్ వి కృష్ణ, నూనె రాధాకృష్ణ, మానుక సంతోష్, ఎర్ర రంజిత్ కుమార్, ఉటూరి ఉమాపతి,బట్టు అరుణ్ కుమార్, మాతలు, భక్తులు, పాల్గొన్నారు.

## ముగిసిన జిల్లాస్థాయి కబడ్డీ టోర్నమెంట్

**విజేతగా తుంగూరు కబడ్డీ జట్టు**

ప్రభాతవార్త బీర్పూర్:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో రెండు రోజులపాటు నిర్వహించిన జిల్లా స్థాయి మండల్ టు మండల్ కబడ్డీ టోర్నమెంట్ శనివారం రోజు ముగిసింది.కీ. శే. పొన్నమల్ల సత్తన్న గారి స్మారక కబడ్డీ టోర్నమెంట్ లో భాగంగా జరిగిన పోటీలలో తుంగూర్ గ్రామానికి చెందిన టీమ్ మొదటి బహుమతి 7000రూ: ద్వితీయ బహుమతి పోరండ్ల గ్రామానికి చెందిన టీమ్ 3000రూ గెలుపొందరు. టోర్నమెంట్ స్పాన్సర్ పొన్నమల్ల ప్రభాకర్ లహరి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఆర్గనైసర్లుగా బంటి. హరీష్. విజయ్.వంశీ,స్కోర్ మాస్టర్ గా గంగాధరి మనోహర్ వ్యవహరించారగా. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మణ్ రావు, స్థానిక మాజీ ఎంపీటీసీ ఆడేపు మల్లీశ్వరి తిరుపతి, మాజీ ఉప సర్పంచ్ ఆడేపు రవి,శ్రీ కృష్ణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఓగుల అజయ్, వార్తాపత్రిక విలేకర్ ఆడేపు వెంకటేష్, దోసారపు విజయ్ మరియు తుంగూర్ గ్రామప్రజలు సంక్రాంతి పండుగను ఈ పోటీలతో ఎంతో ఆహ్లాదంగా పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలు సరికాదు

కొనరావుపేట, ప్రభాతవార్త.

బిఆర్ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలు సరికాదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా తీవ్రంగా ఖండించారు. కొనరావుపేట మండలంలోని మల్కాపేట రిజర్వాయర్ పంప్ హౌస్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఈ ప్రాజెక్ట్ పనులు నడిచినప్పుడు ఇసుక, మట్టిని దోచుకున్న దొంగలు ఈ రోజు నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్న వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను విమర్శించడం తగదని అన్నారు. మీరు దోచుకున్న ప్రతీది ఆధారాలతో సహా తొందరలోనే బయట పెడుతామని హెచ్చరించారు. 10 సంవత్సరాలలో చేసిన అభివృద్ధిని కాంగ్రెస్ కేవలం ఒక సంవత్సరంలో చేసి చూపించిందని, దీనిపై కొనరావుపేట బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద బహిరంగ చర్చకు సిద్ధమని సవాలు విసిరారు. ఈ సమావేశంలో ఎఎంసి చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్, జిల్లా కార్యదర్శి గొట్టె రుక్మిణి, ఎఎంసి డైరెక్టర్లు వెంకన్న, నాగభూషణం, లింబయ్య, అజీమ్ పాషా, ప్రభాకర్, శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి ప్రభాకర్, బిసి సెల్ కార్యదర్శి శంకర్, సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి, బొర్ర రవీందర్, సదానందం, కాశీరామ్, రమేష్ రెడ్డి, రవీందర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు కుంట శ్రీనివాస్, పెంతల శ్రీనివాస్, అతికం శ్రీనివాస్, కార్తీక్, దినేష్ తదితరులున్నారు.

## జగిత్యాల వార్త



## ఆర్టీఓ సభ్యుడిగా కమటాల శ్రీనివాస్

**–ఆర్టీఓ ఆఫీసులో బాధ్యతలు స్వీకరించిన కమటాల**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీఓ )సభ్యులుగా జగిత్యాల పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కమటాల శ్రీనివాస్ నియామకమాయ్యరు. ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజు ఉత్తర్వులు జరిచేయగా సోమవారం జగిత్యాల ఆర్టీఓ శ్రీనివాస్ సమక్షంలో కమటాల శ్రీనివాస్ బాధ్యతలు తీసుకున్నారు.శ్రీనివాస్ జగిత్యాల వర్తక సంఘం అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. శ్రీనివాస్ నియామకానికి సహకరించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిలకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. కొమటాల శ్రీనివాస్ గతంలో యూత్ కాంగ్రెస్ నాయకునిగా కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేయడంతో పాటు పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేశాడు ఆర్టీఓ సభ్యులుగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ ను ,జగిత్యాల జిల్లా రవాణా శాఖాధికారి శ్రీనివాస్, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి,జగిత్యాల పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉటూరి నవీన్ కుమార్, సీనియర్ పాత్రికేయులు టీవీ సూర్యం,పెద్దిరెడ్డి రవీందర్ రెడ్డి, పల్లెర్ల రాజు, పెద్ది శ్రీనివాస్,బొడ్ల రాజు,తదితరులు అభినందించారు.

## టియుడబ్ల్యుజె (ఐజెయు) సభ్యత్వాల నమోదు

ప్రభాతవార్త బీర్పూర్:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని జర్నలిస్టులు టియుడబ్ల్యుజె (ఐజేయు ) జర్నలిస్టుల సంఘం జగిత్యాల జిల్లా నూతన మరియు పునరుద్ధరణ సభ్యత్వ కార్యక్రమాన్ని సోమవారం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సుంకరపెల్లి రవీందర్ అధ్యక్షతన నిర్వహించి సభ్యత్వ నమోచేపించారు.బీర్ పూర్ మండలం వర్కింగ్ జర్నలిస్టులు నూతన మరియు పునరుద్ధరణ సభ్యలు అంతా కలిసి సభ్యత్వం చెల్లించి సభ్యత్వాలను తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ జర్నలిస్టుల నైతిక విలువలు కాపాడాలని, జర్నలిస్టులు ప్రజల తరఫున ప్రశ్నించే గొంతు గా ఉండాలని అన్యాయాన్ని ప్రశ్నించడంలో కలిసికట్టుగా ముందుండాలని జర్నలిస్టులంతా ఐక్యమత్యంగా ఉండి ఒకరికి ఒకరు అండగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అక్కినపెల్లి వేణుగోపాల్, ఆడెపు రవి, పోకల్కర్ హుస్సేన్, శనిగారపు రవి, శనిగారపు రాజేష్, శనిగారపు రమేష్, పురం శెట్టి శ్రీనివాస్, గుమ్మడి రమేష్,చిర్నేని శ్రీనివాస్, గంగాధరి పూర్ణచందర్, తోగేటి చంద్రశేఖర్, ఆడెపు వెంకటేష్ లు పాల్గొన్నారు.

## స్నేహితుని కుమారునికి ఆర్థిక సహాయం

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1989 సంవత్సరం పదవ తరగతి తోటి స్నేహితుడు రామస్వామి కుమారుడు సాద్విక్ రోడ్డు ప్రమాదంలో గాయ పడి హైదరాబాద్ లో చికిత్స పొందుతున్న అతని స్నేహితులందరం కలసి 50 వేలు ఆర్థిక సహాయం అందించారు.



## ఘనంగా భోగి వేడుకలు

ఓదెల ప్రభాత వార్త.



భారతీయ సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ ఓదెల మండలం హరిపురం గ్రామంలో గ్రామ ప్రజలు భోగి పండుగ సందర్భంగా భోగి మంటలు వేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు గ్రామస్తులు చిన్న పెద్ద అందరూ భోగి మంటలు వేసి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో పాడిపంటలతో చల్లంగా ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ,కాసారపు శ్రీనివాస్ , కాసారపు ఐలయ్య , కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి.గాజుల శివశంకర్ ,అటెపల్లి రాజు ,తుమ్మల సదయ్య , అమ్ముల మల్లయ్య ,గడ్డం రత్నం ,గంట లక్ష్మిమయ్య, గంధం శ్రీనివాస్ , గుండేటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంగనాయక స్వామి కళ్యాణం

ప్రభాతవార్త ఎలిగేడు:

ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ధనుర్ మాసాన్ని పురస్కరించుకొని సోమవారం గోదా రంగనాయకుల స్వామి కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య కన్నుల పండుగగా నిర్వహించారు వైష్ణవ దేవాలయాల్లో తిరుప్పావై వ్రత పూజలు నిర్వహించి చివరి రోజున శ్రీ గోదా రంగనాయక స్వామి కళ్యాణాన్ని నిర్వహిస్తారు కళ్యాణ అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు.

## మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్‌ను సన్మానించిన జిల్లా అధ్యక్షుడు

వీణవంక, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సమస్యల సాధికారిత కోసం, అలాగే బలహీన వర్గాల హక్కుల కోసం తన కలం రాతలతో ప్రభుత్వాలను కదిలించిన రాష్ట్ర మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, టియుడబ్ల్యూజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతి లను జిల్లా సగర సంఘం అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్ సోమవారం వీణవంక మండల కేంద్రంలోని తన కార్యాలయంలో వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

-జమ్మికుంట సిఐ వరంగంటి రవి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



వాహనదారులు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని జమ్మికుంట సిఐ వరంగంటి రవి తెలిపారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని బస్టాండ్ వద్ద జమ్మికుంట సిఐ వరంగంటి రవి ఆధ్వర్యంలో వాహనదారులకు రోడ్డు భద్రత నియమాల పట్ల అవగాహన కల్పించారు. సోమవారం జమ్మికుంట బస్టాండ్ సమీపంలో ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు ప్రమాదాల గురించి రోడ్డు భద్రత ప్రోగ్రాంలో పెట్టి ప్రజల్లో మార్పు వచ్చేలా వారికి ట్రాఫిక్ రూల్స్ చెప్పడం జరిగింది. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని వాహనానికి సంబంధించిన పేపర్లు, ప్రతి వాహనానికి ఇన్సూరెన్స్ ఖచ్చితంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించారు.

## కన్నుల పండువగా గోదాదేవి రంగనాయక స్వామి కల్యాణ మహోత్సవం

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 46వ డివిజన్ కాకతీయ నగర్ భక్తాంజనేయ స్వామి ఆలయంలో గోదా దేవి రంగ నాయక స్వామి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. భోగి పండుగను పురస్కరించుకొని సోమవారం ఆలయ ప్రాంగణంలో ప్రధాన పూజారి బూర్ల గణేష్ ఆధ్వర్యంలో వేద పండితులు నూతి అంబదాసు, కొక్కుల మల్లేష్, ఆడేపు సాయి, వకుళాభరణం శ్రీనివాస్, బండారి రాయమల్లు, వేద పండితుల మధ్య గోదా దేవి రంగనాథ స్వామి కల్యాణం కమనీయంగా కొనసాగింది. ఈ కల్యాణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, గోదా రంగనాథ స్వామి దీవెనలు అందుకొని వారి పిల్లలు, కుటుంబాలు, వారు నివసిస్తున్న ప్రాంతాల్లో అందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండేవిధంగా గోదా రంగనాథ స్వామి దీవించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు దాట్ల జేమ్స్ రెడ్డి, ఎన్‌సిపి పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీధర్, కార్పొరేషన్ నాయకులు మొలుగూరి మహేష్, గొర్రె నర్సింగరావు, భక్తివాసులు ఉప్పరి మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలి

ఎస్ఐ చంద్రకుమార్

రామగిరి ప్రభాతవార్త:



ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి అని రామగిరి మండల ఎస్సై చంద్రకుమార్ అన్నారు. సోమవారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటనరీ కాలనీ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్, డైరెక్టర్స్ మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి వినూత్న కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో భాగంగా యమధర్మరాజు వేషధారణతో వాహన చోదకులు వాహనంపై వెళ్తున్నప్పుడు హెల్మెట్ ధరించనివారు తమ వెంటనే ప్రమాదం ఉందని తెలుపుతూ, ధరించిన వారికి పూలు ఇచ్చి అభినందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రామగిరి ఎస్సై చంద్రకుమార్ మాట్లాడుతూ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించినందుకు లయన్స్ క్లబ్ సభ్యులకు అభినందనలు తెలిపారు .అలాగే ప్రజలు రోడ్డు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, రోడ్డు భద్రతా చర్యలు పాటించకపోవడమే ఇలాంటి ప్రమాదాలకు ప్రధాన కారణం అన్నారు.రాంగ్ సైడ్ డ్రైవింగ్, రోడ్డు భద్రతా నియమాలు లేకపోవడం, చర్యలు, అతివేగం, మద్యం తాగి వాహనాలు నడపడం మొదలైన వాటి వల్ల రోడ్డు ప్రమాదాల గురించి మనం ఎప్పుడూ వార్తల్లో లేదా స్నేహితుల ద్వారా వింటూనే ఉంటామన్నారు. చాలావరకు ప్రమాదాలు హెల్మెట్ ధరించకపోవడం వలన జరుగుతున్నాయని ,కాబట్టి ప్రతి ఒక్కరు తమ కుటుంబం గురించి ఆలోచించి హెల్మెట్ ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ఒకవేళ ఇచ్చినట్లయితే ఏదైనా జరిగితే మైనర్లపై మరియు వాహన యజమానిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ డైరెక్టర్ డాక్టర్ శరణ్య మారుతి యాదవ్, కళాదర్ రెడ్డి వీరితో పాటు పోలీసు సిబ్బంది శ్రీనివాస్,చంద్రమోళి, రాజ్ కుమార్,క్లబ్ సభ్యులు శ్రీనివాస చారి, సురేష్ మరియు సింగరేణి యువ బలగం సభ్యులు క్రాంతి, సంతోష్ ,శ్రీనివాస్ రెడ్డి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గోదా రంగనాయక స్వామి కల్యాణం

గొల్లపల్లి ప్రభాతవార్త :

ధనుర్మాస ముగింపు సందర్భంగా గొల్లపెల్లి మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి ఆలయంలో గోదా రంగనాయకుల స్వామి వారి కళ్యాణాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో స్వామివారి ఉత్సవమూర్తులను వేదికపై ఆసీనులు చేసి అలంకరించి తిరునహరి సత్యనారాయణ చార్యుల వేదమంత్రోత్సవాల నడుమ స్వామివారి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. గ్రామంలోనీ భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు భక్తులకు చెన్నాడి ఉమేష్ రావు కృష్ణవేణి దంపతులచే అన్న ప్రసాదం అందించారు ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త అనంతుల భూమయ్య గ్రామ ప్రజలు ,భక్తులు పాల్గొన్నారు

# మెట్‌పల్లి వార్త

## ఘనంగా గోదాదేవి రంగ నాయకుల కళ్యాణం

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



పట్టణంలోని ఎస్సారెస్పీ కోదండ రామాలయంలో సోమవారం శ్రీ గోదాదేవిరంగనాయకుల కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షుడు, ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తలంబ్రాలను తీసుకరాగా, ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, కళ్యాణం జరిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సరోజన దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరితో పాటు మున్సిపల్ చైర్మన్ రణవేని సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, కౌన్సిలర్లు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల డైరీ ఆవిష్కరణ

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



పట్టణంలో న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర డైరీని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి మెట్పల్లి కోర్టు ఆవరణలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయవాదులకు సంబంధించిన 2025 సంవత్సరపు డైరీలను అందచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రాంబాబు, జనరల్ సెక్రెటరీ వేణుగోపాల్ ,న్యాయవాదులు వెంకటనర్సయ్య, ఒజ్జెల శ్రీనివాస్, సుదర్శన్, దయాకర్ వర్మ, గంగారాజం ,ఆనంద్ గౌడ్, వెంకటేశ్వర్లు, నర్సాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మర్కతే ఇంత జామి పట్టణ అధ్యక్షుడిని సన్మానించిన కరంచంద్

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మెట్‌పల్లి పట్టణ మర్కతే ఇంతే జామి కమిటీ అధ్యక్షుడిగా అక్తర్ జానీ, కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ముఖీమ్ ఇటీవల ఎన్నికవగా.. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ సోమవారం పట్టణంలోని ఆయన నివాసంలో వారిని అభినందిస్తూ, శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సంఘానికి సంబంధించిన వారికి ఎలాంటి సమస్య ఉన్న అందుబాటులో ఉండి సమస్యలన్నీ పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, సీనియర్ న్యాయ వాదులు అబ్దుల్ హఫీజ్, రజాక్, ఎండి రైసోద్దిన్, జియా, సాదక్, కలీంజానీ, జావేద్, రెహమాన్, జమాల్, తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలోని రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ కొండూరి రవీందర్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలోని రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కేడిసిసి బ్యాంక్ ఛైర్మన్ కొండూరు రవీందర్ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు నీటి సమస్య కరెంటు సమస్య లేకుండా పాలన నిర్వహించిందని అన్నారు. రాబోయే ఎండాకాలంలో రైతులకు నీటి సమస్య కరెంటు కటకట లేకుండా చూడాలని అన్నారు. ఎరువుల సమస్యతో రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి అన్నారు రెండో సమయంలో కూడా ఎరువులకు ఇబ్బంది లేకుండా యూరియా రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. రైతులకు ఇప్పటికీ కూడా పెట్టుబడి సాయం అందలేదని కొంతమంది రైతులు పంటలను సాగు చేయలేదన్నారు. రైతులకు ప్రభుత్వం మీద నమ్మకం పోయిందన్నారు. కరీంనగర్ లో జరిగిన సభకు అధికారికంగా బ్యాంకు ఛైర్మన్ లకు ఆహ్వానం ఉంటుంది. నిన్నటి రోజు ఏ అధికారి కూడా నాకు సమాచారం అందించలేదని అన్నారు. సహకార సంఘాల సమన్వయంతో గ్రామాలలోని సమస్యలను అధికారులకు తెలిసే విధంగా సమావేశాలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కొనుగోలు చేసిన భూములను కూడా కబ్జా ఇప్పటి ప్రభుత్వం అంటుందన్నారు. సిరిసిల్ల నియోజకవర్గం లో కక్షపూరిత రాజకీయాలు జరుగుతున్నాయని అక్రమ అరెస్టులు చేస్తున్నారన్నారు. కక్షపూరిత రాజకీయాలు మానుకొని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, గూడూరు ప్రవీణ్ , దారుణం లక్ష్మీనారాయణ, గుండ్లపల్లి పూర్ణచందర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల మాటలతో మోసపోవద్దు

**పట్టణ సీఐ కృష్ణ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని కృష్ణ అన్నారు. సోమవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీనగర్ కాలనిలో మీకోసం కార్యక్రమం పై ప్రజలకు అవగాహన పట్టణ సిఐ కల్పించారు ఈ సందర్భంగా సి.ఐ గారు మాట్లాడుతూ ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందినీ తెలిపారు . గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని అన్నారు. సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించలని గ్రామస్థులను కోరారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని సూచించారు.వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్



ఆవశ్యకత గురించి వివరించారు.గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలన్నారు . గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలన్నారు. 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు.

# ప్రగతి శుభోదయం ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో సంక్రాంతి సంబరాలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:





పట్టణంలోని ప్రగతి శుభోదయం పాఠశాలలో సోమవారం సంక్రాంతి సంబరాలను కరస్పాం డెంట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ రైతుల కోసం ఈశ్వరుడు నందిని భూమి పైకి పంపిన రోజుననే భోగి పండుగ జరుపుకుంటారని చరిత్ర చెబుతుంది అందులో భాగంగా ధనస్సు రాశి నుంచి సూర్యుడు మకర రాశిలోనికి ప్రవేశించడం మూలంగా చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది కాబట్టి ఆ రోజున భోగి మంటలు కాల్చడం జరుగుతుంది రెండవ రోజు మకర సంక్రాంతి జరుపుకోవడం జరుగుతుందన్నారు. కనుము రోజున పశువులను స్నానం చేయించి వాటి కడుపులోనికి నూనెను తాగించడం జరుగుతుంది సంక్రాంతి పండుగలో ప్రగతి శుభోదయం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో పిల్లలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతి సాయి ప్రియ లతా స్వర్ణలత కల్పనా పద్మ ధనుశ్రీ కవిత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిజెపి శ్రేణుల అభినందన సభ, బైక్ ర్యాలీ

కొనరావుపేట, ప్రభాతవార్త.



బిజెపి కొనరావుపేట మండల నూతన అధ్యక్షునిగా మిర్యాల్కర్ బాలాజీ ఎన్నికవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పార్టీ నాయకులు మండల కేంద్రంలో అభనందన సభ చేపట్టారు. అనంతరం మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ధర్మారం నుంచి కొనరావుపేట మండల కేంద్రం వరకు బైక్ ర్యాలీ కొనసాగించారు. మండల అధ్యక్షునిగా నియమితులైన మిర్యాల్కర్ బాలాజీని సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పల్లం అన్నపూర్ణ, మండల, గ్రామ శాఖల నాయకులున్నారు.

# క్రీడలతోనే మానసిక, శారీరక ఉల్లాసం

**చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు**

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని షెటిల్ టోర్నమెంట్ను ప్రారంభిస్తున్న సీఐ, ఎస్ఐ, నాయకులు. క్రీడలతోనే మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలోని ఫిట్నెస్ ఫ్రీక్ బ్యాడ్మింటన్ క్లబ్ గ్రౌండులో మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన షెటిల్ టోర్నమెంట్ను చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు, విద్యార్థులు, విద్య క్రీడతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. క్రీడల వల్ల క్రమశిక్షణ పెరుగుతుందన్నారు. యువత, విద్యార్థులు గంజాయి, మొబైల్ వాడటం, చెడు వ్యసనాలను దూరంపెట్టి క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహించడం ద్వారా వివిధ ప్రాంతాల క్రీడాకారుల మధ్య స్నేహాభావం పెరుగుతుందన్నారు. పోలీస్ శాఖ ఆధర్యంలో రానున్న రోజుల్లో క్రీడలను ప్రోత్సహించడం కోసం

## రైలు కిందపడి
# రిటైర్డ్ ఆర్టీసీ కండక్టర్ ఆత్మహత్య

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

సోమవారం ఉదయం హుజురాబాద్ పట్టణంలోని విద్యానగర్ కు చెందిన బోనగిరి కమలాకర్ (63)అనే రిటైర్డ్ ఆర్టీసీ కండక్టర్ రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు మద్యం త్రాగుడుకు బానిసై జమ్మికుంట దుర్గ కాలనీ ప్రక్కన గల రైలు పట్టాలపై ఎగువ ఎస్ఓబి గూడ్స్ ట్రైన్ క్రింద పడి ఆత్మహత్య చేసుకొని మృతి చెందినట్లు రామగుండం ప్రభుత్వ రైల్వే హెడ్ కానిస్టేబుల్ గంగారపు తిరుపతి తెలిపారు. రామగుండం ప్రభుత్వ రైల్వే హెడ్ కానిస్టేబుల్ జి. తిరుపతి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.




# క్యాలెండర్ ఆవిష్కరణ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



తెలంగాణ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం కాకా అభిమానుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను సోమవారం ఆవిష్కరించారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిర్వహించిన కార్యక్రమంలో క్యాలెండర్ ను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సీనియర్ అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం చేతుల మీదుగా ఆవిష్కరింప చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి భోగి మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. షెడ్యూలు తెగల సంక్షేమ కాక అభిమానుల సంఘం స్థాపించిన తొమ్మిది ఏండ్లు గా అధ్యక్షులు మేకల కమలాకర్ పనిచేస్తూ ప్రతి సంవత్సరం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. కాకా స్ఫూర్తితో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన శాంతియుత బాటలో దళితుల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి బండారి బాల్ రెడ్డి, తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం, ఎస్సీ విభాగం జిల్లా కన్వీనర్ మంగ కిరణ్, జిల్లా నాయకులు ఎగదండి స్వామి, నర్మాల మాజీ సర్పంచ్ ఎడబోయిన రాజు, సింగిల్ విండో డైరెక్టర్ మల్యాల రాజవీర్, మండల అధ్యక్షులు లక్కం బాబు, గన్నె నాగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏడబోయిన ప్రభాకర్, బరిగేల అభిలాష్, దోసల వికాస్ బాబు, తోడేటి సుదర్శన్, బరిగేల నవీన్, దోసల శంకర్, ఏడ బోయిన అనిల్, లక్కం నాంపల్లి, బరిగెల మహేష్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# వైభవంగా గోదాదేవి కళ్యాణం


గంభీరావుపేట, ప్రభాతవార్త:



గోదాదేవి కళ్యాణ మహోత్సవం సోమవారము గంభీరావుపేట మండల కేంద్రంలోని శ్రీ సీతారామస్వామి ఆలయంలో వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్రోత్సవాలతో గోదాదేవి కళ్యాణ మహోత్సవం జరిపించారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఆలయానికి చెందిన పురోహితులు వేణు, శ్రీనివాస్, సుదర్శన్ లు కళ్యాణాన్ని జరిపించారు. కళ్యాణ మహోత్సవ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ఘనంగా గోదాదేవి కళ్యాణం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గోదాదేవి కళ్యాణం సోమవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

# అధికారిక సమావేశంలో ఇదేం పద్ధతి

## కౌశిక్ రెడ్డి రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకోవాలి

## జగిత్యాల నియోజకవర్గం అభివృద్దే లక్ష్యం

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్




**కరీంనగర్,ప్రభాతవార్త:**అధికారిక సమావేశంలో ఇదేం పద్ధతి అని,ప్రజస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛగా మాట్లాడే హక్కు ఉంటుందని జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు..ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో అధికారిక సమావేశంలో జరిగిన ఘటనపై ఆయన సోమవారం కరీంనగర్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశాడు.ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గ ప్రజలు తనని ఎమ్మెల్యేగా గెలిపించారని తెలిపారు.ఎన్నికల సమయంలో వేరే పార్టీ టికెట్ తో పోటీ చేశానని, అనంతరం నియోజక వర్గం అభివృద్ధిలో భాగంగా మాత్రమే పార్టీ మారినట్లు స్పష్టం చేశారు.నియోజకవర్గ ప్రజలు తనను ఎన్నికల్లో గెలిపించి రెండవసారి అవకాశం కల్పించారన్నారు.ప్రజల రుణం తీర్చుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని స్పష్టం చేశారు..నియోజకవర్గం అభివృద్ధి పరచాలనే ఉద్దేశ్యంతో మాత్రమే ముందుకు సాగుతున్నట్లు చెప్పారు.అదే క్రమంలో ఆదివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధికారిక సమావేశం జరిగిందన్నారు..అందులో భాగంగా తాను జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి,సమస్యల పరిష్కారం కోసం మాట్లాడుతున్న క్రమంలో బిఆర్ యస్ హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ దుర్భాషలడినట్లు వివరించారు. తనను సమావేశంలో మాట్లాడనివ్వకుండా అడ్డుకొని దురుసుగా మాట్లాడుతూ,చేతులతో త్రోసివేస్తూ కౌశిక్ రెడ్డి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినట్లు తెలిపారు.ఈ ఘటనపై స్పీకర్ కి కూడా పిర్యాదు చేసినట్లు చెప్పారు.తన ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే విధంగా వ్యవహరించిన కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కరీంనగర్ పోలీసు స్టేషన్ లో కంప్లైంట్ ఇచ్చినట్లు వెల్లడించారు.తోటి ఎమ్మెల్యేను అని కూడా చూడకుండా కౌశిక్ రెడ్డి వ్యవహరించిన తీరు బాధాకరమని అన్నారు.ఇప్పటికైనా కౌశిక్ రెడ్డి తన ప్రవర్తన మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,సూడ ఛైర్మెన్ నరేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే అరేపల్లి మోహన్,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..

### ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని

# ఎందుకు అరెస్టు చేశారు.?

## ఏ సెక్షన్ల కింద అదుపులో తీసుకున్నారు

## కౌశిక్ రెడ్డి అరెస్టును ఖండిస్తున్నా మాజీ ఎంపీ వినోద్ కుమార్



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని పోలీసులు కారణాలు తెలుపకుండ అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నట్లు మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ తెలిపారు.సోమవారం హైదారాబాద్ లో కరీంనగర్ పోలీసులు కౌశిక్ రెడ్డిని ఎందుకు అరెస్టు చేస్తున్నారో..? ఏ సెక్షన్ కింద అదుపులో తీసుకున్నారో..? ముందుగా చెప్పాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. కారణాలు ముందస్తుగా చెప్పకపోవడం రాజ్యాంగం ప్రకారం తప్పు అని, చట్టం ముందు నేరం అని తెలిపారు. కారణాలు ముందస్తుగా చెప్పకుండా, అకారణంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు.వెంటనే కౌశిక్ రెడ్డిని విడుదల చేయాలన్నారు..

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎస్ఐ



**తిమ్మాపూర్,ప్రభాతవార్త :** తిమ్మాపూర్ గ్రామపంచాయతీ యువతి, యువకులను క్రీడల్లో ప్రోత్సహించడం కోసం తిమ్మాపూర్ ప్రీమియర్ లీగ్ కికెట్ పోటీలను ఎల్ఎండి ఎస్ఐ తాండ్ర వివేక్ ప్రారంభించారు.. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం అధ్వర్యంలో మాతంగి కాంతమ్మ, మల్లయ్య స్మారకార్థం స్థానిక పోచమ్మ టెంపుల్ గ్రౌండ్లో మాతంగి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. క్రికెట్ పోటీలను ఎల్ఎండి సబ్ ఇన్స్పెక్టర్ తాండ్ర వివేక్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెగ్యులర్ గా ఆటలు అడడం వలన మానసిక ఉల్లాసం,,దేహదారుఢ్యంతో పాటు స్నేహభావం పెంపొందుతుందనీ అన్నారు ఈ పోటిలు రెండు రోజుల పాటు కొనసాగుతాయని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దుండ్ర రాజయ్య యాదవ్, కాంగ్రెస్ నాయకులు పోలు రాము, రమేషు, ఆర్గనైజర్లు బొర్ర వంశీ, చిలుకూరు అనిల్, పోతురాజు దేవేందర్ లతో పాటు గా క్రీడాకారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు...



# నిత్యవసర సరుకులు పంపిణీ

**తిమ్మాపూర్, ప్రభాతవార్త :** తిమ్మాపూర్ మండల పరిధిలోని మన్నెం పల్లి గ్రామంలో ఆదివారం జరిగిన కెనాల్ వరద బాధితులకు స్థానిక ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు 30 మంది కుటుంబాల పైచిలుకు ఒక్కొక్క కుటుంబానికి 10 కేజీల సన్న బియ్యం వన్ కేజీ ఆయిల్ వన్ కేజీ పెసరపప్పును బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ ఎల్ గౌడ్ ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం నుండి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో కంపెనీ కార్యక్రమం చేశారు. కాంగ్రెస్ బీసీ సెల్ ఎస్సీ సెల్ మైనారిటీ సెల్ వివిధ అనుబంధ శాఖల అధ్యక్షులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల ప్రభుత్వం అని ఏ ఆపదనైనా తీర్చగలుగుతుంది, బాధితులు అధైర్యపడవద్దని భరోసా నింపి నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. బుర్ర కనకయ్య గౌడ్ సుదగోని శ్రీనివాస్ పార్నంది దుర్గయ్య తాళ్లపల్లి కిరణ్ గౌడ్ జేజల సంపత్ గుంటి శ్రీనివాస్ పోట్ట శ్రీనివాస పోతుగంటి శ్రీనివాస్ తాళ్లపల్లి కొమురయ్య ఎండి జాఫర్ రావుల కృష్ణ గౌడ్ గుంటి మధుకర్ పారునంది మల్లేశం పారునంధి కిషన్ కొయ్యడ సమ్మయ్య గుంటి అయోధ్య గోదారి చరణ్ కుమార్ పార్నంది శివశంకర్ పార్నంది జగదీష్ వేముల అనిల్ వేముల దేవి సుధాగోని పర్శ రాములు పార్నంది జలపతి బూడిద పోచయ్య కోల కాని శేఖర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఈఈని సన్మానించిన యూత్ సభ్యులు



**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూరు గ్రామానికి చెందిన రోడ్డ యాదగిరి ఇటీవల కరీంనగర్ కార్పొరేషన్ విభాగంలో ఈఈ ప్రమోషన్ పొంది నూతన బాధ్యతలు చేపట్టారు. సోమవారం మానకొండూరు గ్రామానికి చెందిన యూత్ సభ్యులు ఈఈ యాదగిరిని శాలువ కప్పి పూల మాలతో సన్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ యూత్ సభ్యులు ఆంజనేయులు, మారుతి, శంకర్, సంపత్, కొమురయ్య, వినోద్, లక్ష్మయ్య, సురేష్, షానవాజ్, బాబుదేవ్ పాల్గొన్నారు.

## షార్ట్ ఫిలింలను ఆదరించండి

**మానకొండూర్, ప్రభాతవార్త:** విలేజ్ (పల్లె) చిత్రాలు యూట్యూబ్ చానల్లో ప్రసారమవుతున్న షార్ట్ ఫిలిం లను ప్రజలు ఆదరించాలని షార్ట్ ఫిలిం నిర్మాత ఆరుట్ల రమేష్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొండపలకల గ్రామంలో సంక్రాంతి పండక్కి పోచవ్వ బిడ్డ లఘు చిత్ర పోస్టర్ ఆవిష్కరించారు. నటీనటులు పోచవ్వ, భాస్కర్, శంకర్, అభిలేష్, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## గొయ్యిలో పడి మహిళకు తీవ్ర గాయాలు



**చిగురుమామిడి, ప్రభాతవార్త :**చిగు రుమామిడి మండలం లోని లంబాడిపల్లి గ్రా మానికి చెందిన జీల కేత వ్వ అను మహిళ తన కుమారుడితో కలిసి ద్విచక్ర వాహనంపై పండగపూట తల్లిగారింటికి బొమ్మనపల్లి గ్రామానికి పోయి తిరిగి ఇంటికి వస్తుండగా సుందరగిరి లో రోడ్డుపై ఉన్న మిషన్ భగీరథ గొయ్యి పక్కన అడ్డుగా పెట్టిన బండ రాయి తట్టుకొని కింద పడటంతో తీవ్ర గాయా లైనట్లు వారు తెలిపారు. ఈ ప్రమాదంలో కేతవ్వ రెండు కాళ్ళు విరగడంతో 108 సహాయంతో కరీంనగర్లోని ఆసుపత్రికి తరలించారు. రోడ్డుకు అతి సమీపంలో మిషన్ భగీరథ లీకేజీ వలన మరామ్మత్తు పనులు సకాలంలో చేయకపోవడం పైగా అడ్డుగా రాయిని పెట్టడం అది చీకటి సమయంలో కనిపించకపోవడంతో ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. రోడ్డుకు ఇవతలి వైపు కూడా మిషన్ భగీరథ మరో లీకేజీ మరామ్మత్తు చేసి పూర్తి స్థాయిలో పూడ్చకుండా వదిలి వేశారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ ప్రాంతంలో తరుచు మిషన్ భగీరథ లీకేజీలతో ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

## ఘనంగా భోగి పండుగ



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త :** పంటణంలో సోమవారం భోగి పండుగ ఘనంగా జరుపుకున్నారు, ఉదయం మహిళలు తమ తమ ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టారు. ఇక చిన్న పిల్లలకి రేగు పండ్లు, పూలతో భోగి పండ్లు పోశారు. పిల్లల తలపూ రేగు పండ్లు పోస్తే ఆరోగ్యంగా ఉంటారని నమ్మకం.

## లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**శంకరపట్నం,ప్రభాతవార్త :** ప్రభాతవా సీఎం సహాయనిధి కింద పేదలకు చెక్కుల పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్ సోమవారం మండలంలోని మొలంగూర్ గ్రామంలో స్థానిక కార్యకర్తలతో కలిసి లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నేరెళ్ల సంతోష్, ఉపాధ్యక్షులు కల్లూరి సంతోష్, ప్రధాన కార్యదర్శి అన్నాడి తిరుపతిరెడ్డి, బీసీ సెల్ ప్రెసిడెంట్ రేగుల తిరుపతి, సీనియర్ నాయకులు కుంట తిరుపతిరెడ్డి,చీకట్ల కుమారస్వామి, పెంట సాంబయ్య,మోరే పోచయ్య, నాయకులు రాయిని రమేష్,గాజుల మహేష్,మనోచారి,మోరె సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

### పార్టీ ఫిరాయింపులపై చరిత్ర తెలుసుకొని మాట్లాడాలి

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీకి చెందిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రవర్తనపై, కాంగ్రెస్ పార్టీకి చెందిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం విమర్శలు చేశారు. సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అత్యధిక గృహంలో విలేకరుల సమావేశం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో జరిగిన రివ్యూ సమావేశంలో కౌశిక్ రెడ్డి వ్యవహార శైలి సిగ్గుచేటు అన్నారు. జగిత్యాల కాంగ్రెస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పట్ల కౌశిక్ రెడ్డి దూకుడుగా ప్రవర్తించాడం దుర్మార్గం అన్నారు. కెసిఆర్, కేటీఆర్ ఇలాంటి సైకోలను ప్రోత్సహిస్తూ శిఖండిలాంటి రాజకీయాలకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి బీఆర్ఎస్ నాయకులు తట్టుకోలేక ఎత్తుగడలు పన్నుతున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ కుట్రలతో ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందకుండా అడ్డుపడుతున్నారని తెలిపారు. కౌశిక్ రెడ్డి రివ్యూ సమావేశంలో కాంగ్రెస్ నాయకులపై చేసిన గొడవ తీరును ఖండిస్తూ, ఇలాంటి ప్రవర్తన వల్ల హుజురాబాద్ ప్రజలు తనను ఎమ్మెల్యేగా గెలిపించినందుకు బాధపడుతున్నారన్నారు. ఇలాంటి వ్యవహారాలకు పాల్పడితే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు ఇలాంటి సైకోలను అదుపులో పెట్టకపోతే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తోటి ఎమ్మెల్యే పట్ల ప్రవర్తించిన తీరుపై ఇప్పటికైనా పాడి కౌశిక్ రెడ్డి స్పందించి ముక్కు నెలకు రాసి క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు. ఇటుకలతో కొడితే మేము రాళ్లతో కొడతామన్నారు. కాంగ్రెస్ నిబద్ధతను, సౌమ్యతను అలుసుగా



తీసుకుంటే ఊరుకునేది లేదన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాల అమలుతో ప్రజల్లో, రైతుల్లో ప్రభుత్వంపై నమ్మకం పెరిగిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వాగ్దానాలపై నిబద్ధత చూపుతూ సంక్షేమ పథకాలను ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. పాడి కౌశిక్ రెడ్డి పార్టీ ఫిరాయింపులపై చరిత్ర తెలుసుకోని మాట్లాడాలన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత కాంగ్రెస్, టిడిపి తదితర పార్టీల ఎమ్మెల్యేలను వారి పార్టీలో చేర్చుకుని ప్రతిపక్ష హోదా లేకుండా చేసిందని తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్‌లో ఇతర పార్టీలు స్వచ్ఛందంగా చేరితే తట్టుకోలేక అక్కసు వ్యక్తం చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు. పాడి కౌశిక్ రెడ్డి వ్యవహరించిన తీరుపై స్పీకర్, డీజీపీ ,కరీంనగర్ పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు బీఆర్ఎస్ అరాచకాలకు ఎదురొడ్డి నిలబడతామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకుడు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఆకారపు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ వార్త

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**ఎస్సై కొత్తపల్లి రవి**



**శంకరపట్నం, ప్రభాతవార్త:** భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలను నివారించగలమని కేశవపట్నం ఎస్సై కొత్తపల్లి రవి అన్నా రు. రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని మండలంలోని తాటికల్ గ్రామంతో పాటు వివిధ గ్రామాల్లో ప్రత్యేక కార్యక్ర మాలు నిర్వహించా రు. ఈ సందర్భంగా యువకులతో ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. కాబట్టి వాహనం నడిపేట ప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచిం చారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతివేగం అనర్థదాయకమని, మద్యం తాగి వాహనం నడపవద్దని చెప్పారు. ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్ఐ స్వాతి హోంగార్డ్ సది సిబ్బంది ప్రజలు తదితరులు ఉన్నారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**తిమ్మాపూర్ సిఐ కర్రె స్వామి**



**తిమ్మాపూర్, ప్రభాతవార్త:** గ్రామాల్లోని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కర్రె స్వామి సూచించారు. రామక్రిష్ణకాలనీ కి చెందిన నలుగురు యువకులు భూతం శ్రీకాంత్, భూతం రాకేష్, కిన్నెర శ్రీనివాస్, కళ్లెం అజయ్ లు ఆదివారం సంక్రాంతి సీజన్10 పేరిట రామక్రిష్ణకాలనీ లో వాలీ బాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్వామి మాట్లాడుతూ గ్రామాల్లోని యువత గంజాయి, మద్యం తో పాటుగా సోషల్ మీడియా కు అలవాటై విలువైన సమయాన్ని, జీవితాలను కోల్పోతున్నారని పేర్కొన్నారు. ఇటువంటి వ్యసనాలకు అలవాటై కేసులపాలైతే ఉద్యోగాలకు దూరమవుతారని అన్నారు. క్రీడలను ప్రోత్సహించే వివిధ పార్టీలకు చెందిన నాయకులకు అభినందనలు తెలిపారు. చెడు మార్గం లో వెళ్లే వాటికి కాకుండా మంచి మార్గం లో వెళ్లే వారికి ఆర్థికంగా సహకరించాలని పేర్కొన్నారు. ఇటీవల సెంట్రల్ పోలీస్ ఉద్యోగం సాధించిన ఊబిది రాజ్ కుమార్ అనే యువకున్ని సిఐ స్వామి, ఎస్ఐ తాండ్ర వివేక్ ప్రత్యేకంగా అభినందించారు. 8 జట్లు పోటీల్లో పాల్గొంటున్నట్లు మ్యాచ్ రిఫరీ గా వ్యవహరిస్తున్న కిన్నెర వెంకటేష్ పేర్కొన్నారు. ప్రథమ, ద్వితీయ, బహుమతులతో పాటుగా వివిధ రకాలుగా సహకరించిన ప్రోత్సాహకులకు టోర్నమెంట్ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలుపుతూ, అతిథులుగా హాజరైన సిఐ, ఎస్ఐ లకు శాలువాలతో సన్మానం చేశారు.

## వైశ్య భవన్ లో సంక్రాంతి వేడుకలు



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం, మహిళా సంఘం ఆధ్వర్యంలో కరీంనగర్ వైశ్య భవన్ లో సంక్రాంతి సంబరాలు సోమవారం జరిగాయి. కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కన్న కృష్ణ, వైశ్య సేవా కేంద్ర అధ్యక్షుడు చిదురు సురేష్ ,వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ చైర్మన్ చిట్టిమల్ల శ్రీనివాస్, యువజన సంఘం అధ్యక్షుడు జీడిగే సాయి కృష్ణ , ప్రధాన కార్యదర్శి ఆకుల మెహర్, కోశాధికారి అమరేందర్, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు చక్కిలం స్వప్న, కార్యవర్గ సభ్యుడు, వైశాస సేవ కేంద్రం డైరెక్టర్లు, జిల్లా సంఘం వివిధ సంఘాల అధ్యక్షుడు, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 1000 మంది కరీంనగర్ ప్రజలు పాల్గొనట్లు నిర్వాహకుడు తెలిపారు..

## ప్రజలంతా భోగభాగ్యాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలి

### ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

**కాంగ్రెస్ నాయకుడు రాజేందర్ రావు**



**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** భోగి, సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా ప్రజలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజలంతా భోగభాగ్యాలు, సుఖసంతోషాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య ఈ పండుగలను జరుపుకోవాలన్నారు. ఈ పండగ సందర్భంగా పతంగులు ఎగరేసే ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రజల జీవితాల్లో ఈ పండుగ సుఖసంతోషాలను నింపాలని ఆకాంక్షించారు. భోగభాగ్యాల సంక్రాంతి పండుగ అందరి ఇంట కలల పంట పండాలని ఆకాంక్షించారు. భోగి అంటేనే ప్రతికూలతను వదిలిపెట్టి నూతన ఉత్సాహంతో ముందుకెళ్లే పండుగ అని తెలిపారు.

# వీధి రౌడీల ప్రవర్తిస్తున్న కౌశిక్ రెడ్డి

### ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రవర్తన మార్చుకోవాలి

**మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్**

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం జిల్లా అభివృద్ధిపై సమీక్ష సమావేశం జరుగుతున్న సమయంలో కౌశిక్ రెడ్డి ప్రవర్తించిన తీరు, ప్రవర్తనను తీవ్రంగా ఖండిస్తున్నామనీ మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ తెలిపారు...సోమవారం కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించి ఆయన మాట్లాడారు. ఈ సంఘటన చాలా బాధాకరమన్నారు. జగిత్యాల శాసనసభ్యుడు సంజయ్ కుమార్ సమావేశంలో మాట్లాడుతూ ఉంటే కౌశిక్ రెడ్డి చేసిన అఘాయిత్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కౌశిక్ రెడ్డి శాసనసభ్యుడు అయి ఉండి తోటి శాసనసభ్యుడైన సంజయ్ కుమారును అడ్డుకొని దాడి చేయడం బాధాకరమన్నారు. వీధి రౌడీల ప్రవర్తిస్తున్న కౌశిక్ రెడ్డి, మరో శాసన సభ్యుడి హక్కులకు భంగం కలిగించినందుకు శాసన సభ్యుడి పదవి నుండి భర్తరఫ్ చెయ్యాలన్నారు. కౌశిక్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. నేను కూడా గతంలో శాసనసభ్యుడిగా పనిచేశాను కానీ ఇలాంటి సంఘటనలు ఎన్నడు చూడలేదన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు సంయనం పాటించాలని మంత్రులు పొన్నం ప్రభాకర్ , దుద్దిల్ల శ్రీధర్ బాబు చెప్పడం వల్లే ఆదివారం కౌశిక్




రెడ్డి క్షేమంగా ఇంటికి వెళ్ళాడన్నారు. లేకపోతే కౌశిక్ రెడ్డి హుజురాబాద్ కు వెళ్లేవాడు కాదన్నారు. కౌశిక్ రెడ్డి ప్రవర్తన మానుకో బిఆర్ యస్ నాయకుల మెప్పు కోసం ఇలాంటి దుందుడుకు చర్యలకు పాల్పడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి హెచ్చరిస్తున్నామని చెప్పాడు. ఈ ప్రెస్ మీట్ లో కాంగ్రెస్ నాయకుడు ఆకారపు భాస్కర్ రెడ్డి, ఎండి తాజ్ ,ఆకుల ప్రకాష్ ,కొరివి అరుణ్ ,వాసాల రవీందర్, లక్ష్మీనారాయణ, ఉప్పరి రవి, కరీం, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి భవన్ లో ఘనంగా ఆత్మీయ సమ్మేళనం

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**
భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఆర్ఎంపి భవన్ లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం



జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నూతన మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్ నూతన అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ తాజా మాజీ అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి పదవీ వీడ్కోలు సందర్భంగా బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మండల నాయకులు, జిల్లా నాయకుల సమక్షంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా కౌన్సిల్ మెంబర్ గా నియమితులైన ఉదారి నరసింహా చారి కి భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ తరపున శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పదాధికారులు, మోర్చాల అధ్యక్షులు, జిల్లా నాయకులు, సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేశారు.

## క్రీడాకారులకు క్రికెట్ కిట్టు అందజేత

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**
బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలోని యువకులకి కరీంనగర్



పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని క్రికెట్ కిట్ అందజేశారు. ఈ క్రికెట్ కిట్టు ను సోమవారం తడగొండలో క్రికెట్ క్రీడాకారులకు బిజెపి మాజీ మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, రేండ్ల మహేందర్, గోగురి దామోదర్ రెడ్డి, మినుకుల శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు సింగరి వెంకటేష్, బూత్ అధ్యక్షులు ఎడపల్లి చంద్రయ్య, కొండ వెంకటేష్, క్రీడాకారులకు అందజేశారు.

## ప్రజల జీవితాలలో సంక్రాంతి వెలుగులు నింపాలి

**-- ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్**

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**
బోయినిపల్లి మండల ప్రజల జీవితాలలో ఈ సంక్రాంతి వెలుగులు నింపాలని, అనుకున్న లక్ష్యాలు దిశగా ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మకర రాశిలో సూర్యుడు ప్రవేశంతో ప్రారంభమయ్యే ఉత్తర యానం పుణ్యకాలం అని ప్రజల జీవితాలలో ఈ సంక్రాంతి పండుగ సుఖ సంతోషాలను నింపాలని ఆకాంక్షించారు. ప్రజలు సిరి, సంపదలతో ఆయురారోగ్యాలతో ఉండాలని



ఆకాంక్షించారు. సంస్కృతి, సాంప్రదాయాలు పరమలించే ఈ సంక్రాంతి ముగ్గులు గొబ్బెమ్మలతో ప్రతి ఇంట పండుగను కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా జరుపుకోవాలని సూచించారు. పండుగ పూట పిల్లలు పతంగులు ఎగురవేసే సమయంలో పెద్దలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సంక్రాంతి వేడుకలలో భాగంగా ముగ్గుల పోటీలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**
సోమవారం కమలాపూర్ మండల కేంద్రంలోని కూరగాయల మార్కెట్ వద్ద యువజన కాంగ్రెస్ కమలాపూర్ మండల శాఖ వైస్ ప్రెసిడెంట్ చేరాల రోహిత్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీ



నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. పోటీలలో మొదటి బహుమతిగా మోటం లావణ్య (5016), రెండవ బహుమతిగా పిట్టల శ్రీవిద్య (3016), మూడో బహుమతిగా దూలం ప్రవస్తి(2016) తదితర విజేతలకు చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాలసాని రమేష్, తవుటం రవీందర్, మోటం కుమారస్వామి, నరసింహారెడ్డి, నాంపల్లి ప్రభాకర్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు ధర్మల శ్రీకాంత్, అసెంబ్లీ కార్యదర్శి ఆడెపు శ్రీకాంత్, కమలాపూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దూడ శ్రీకాంత్, వైస్ ప్రెసిడెంట్ ఏంబడి తేజ, ప్రధాన కార్యదర్శి గాలీబ్ నవీన్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కమలాపూర్ లో భోగి పండుగ వేడుకలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**
సంక్రాంతి సంబురాలు మొదలయ్యాయి. మూడు రోజుల పాటు జరిగే సంక్రాంతి వేడుకల్లో తొలిరోజు భోగి వేడుకలను కమలాపూర్ మండలంలో ప్రగతి యువజన సంక్షేమ సంఘం, ప్రగతి స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో,



భోగి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రావి చెట్టు కూడలి వద్ద వేకువ జామున లేచి భోగి మంటలు వేసి, మహిళలు, చిన్నారులు, యువకులు వాటి చుట్టూ ఉత్సాహంగా తిరుగుతూ ఆట పాటలతో సందడి చేస్తూ భోగి మంటలు జరుపుకున్నారు. గ్రామస్థులు పాత కర్ర సామాగ్రి భోగి మంటల్లో వేసి ప్రజలు భోగ భాగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి యూత్, ప్రగతి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు బాలసాని కుమారస్వామి, పబ్బు అశోక్, సభ్యులు బాలసాని దేవేందర్, పబ్బు సతీష్, ఒడెలు, కుమారస్వామి, సతీష్, చరణ్, రాజేందర్, కరుణ్, లింగమూర్తి, నాగరాజు, జగన్ పాల్గొన్నారు.

## కమనీయం రమణీయం గోదా రంగనాథస్వామి కళ్యాణం

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**
జమ్మికుంట పట్టణంలోని శ్రీ భగవద్గీత జ్ఞాన మందిరంలో ధనుర్మాసం సందర్భంగా సోమవారం శ్రీ గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణం కడుకమనీయం రమణీయంగా నిర్వహించారు. గోదా రంగనాయక స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ కమిటీ వారు ఆలయ ప్రధాన అర్చకులు మరిగంటి సంతోష్ ఆచారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని చూసి తరించడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడం జరిగింది. ఈ సందర్భంగా భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పురం వైకుంఠం గర్రెపల్లి సతీష్ కుమార్, చిదురాల శ్రీనివాస్, జనార్ధన్ రెడ్డి, వ్యాంసాని రాజశేఖర్, కంభంపాటి శివశంకర్, తంగళ్ళపల్లి రాజభాస్కర్, యంసాని సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.






## గురుకుల పాఠశాలల ప్రవేశాల వాల్ పోస్టర్ ఆవిష్కరించిన సిఐ రవి

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**
సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల ప్రవేశాల వాల్ పోస్టర్ ను సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో జమ్మికుంట పట్టణ సిఐ వరంగంటి రవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ వరంగంటి రవి మాట్లాడుతూ



గురుకులాలను బలోపేతం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుం దని అన్నారు. నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సౌకర్యాలు సమకూ ర్చడంలో ముందంజలో ఉందని ఆయన తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. గురుకులాల ప్రిన్సిపాల్స్ సిహెచ్ లచ్చయ్య, ఇందిరా మాట్లాడుతూ దరఖాస్తు చేసుకోవడానికి గాను సర్టిఫికెట్లు జనన, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆధార్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోతో ఏదైనా గురుకుల పాఠశాలను సంప్రదించాలని దరఖాస్తు చేసుకోవడంలో మేము వారికి సహకరిస్తామని వారు తెలిపారు. చివరి తేదీ: 01.02.2025 వరకు ఉందని, 5వ తరగతి అడ్మిషన్ కు అన్ని బాలబాలికల గురుకులాలలో 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు సైనిక్ స్కూల్ ఇతర పాఠశాలలలో బ్యాక్ లాగ్ అడ్మిషన్లకు అవకాశం ఉందని వారు తెలిపారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**
జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పై దురుసుగా ప్రవర్తించినందుకు నిరసనగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను సోమవారం హుజురాబాద్ లో యూత్ కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చల్లూరి రాహుల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొల్లూరు కిరణ్, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు ఆలేటి సుశీల, యేముల పుష్పలత, ఎండి. అఫ్సర్, బండ నవీన్, తౌసిఫ్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలన

**-రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**
**-మహిళలకు ముగ్గుల పోటీలు, యువకులకు క్రికెట్ పోటీలు**

గోదావరిఖని, ప్రభాతవార్త:



రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలన కొనసాగుతుందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం బసంత నగర్ ఎయిర్‌పోర్టు మైదానంలో మహిళలకు ముగ్గుల పోటీలు, యువకులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మనాలీఠాకూర్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పారదర్శకంగా అర్హులైన లబ్దిదారులకు అందేవిధంగా పని చేస్తున్నామని తెలిపారు. రైతులు పండిరచిన ఒక్క గింజ కూడా తరుగు లేకుండా పూర్తి స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం వడ్లు కొనుగోలు చేసిందని, సన్నాలకు 500 బోనస్ ఇచ్చామని తెలిపారు. అతి త్వరలో పాలకుర్తి రిజర్వాయర్ తీసుకొచ్చి ప్రతి ఎకరానికి నీరు అందించి రైతుల గుండెల ఉన్న భారాన్ని తొలగించి వారి కుటుంబాలకు అండగా ఉండబోతున్నామని అన్నారు. బండల వాగు ప్రాజెక్టు సుమారుగా 250 కోట్ల వ్యయంతో పూర్తి చేసుకున్నామని, ఈ విషయాన్ని తెలంగాణ భారీ నీటిపారుదల శాఖ మంత్రి దృష్టికి ఇది వరకే తీసుకెళ్లడం జరిగిందని, వారు ఎప్పుడు సమయం ఇస్తే అప్పుడే బండల వాగు ప్రాజెక్టు ప్రారంభించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. అనంతరం విజేతలకు ఎమ్మెల్యే బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## భోగభాగ్యాల భోగిమంటలు..!

**రాజ్యలక్ష్మి కాలనీలో ఘనంగా భోగిమంటలు వేడుక**

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని మెడికల్ కాలేజీ సమీపంలోని రాజ్యలక్ష్మి కాలనీలో సోమవారం భోగి మంటలు కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. తెలుగువారు అత్యంత సంతోషంగా జరుపుకునే సంక్రాంతి సంబరాలలో భాగంగా సూర్యుడు దక్షిణాయంలో ఉండే చివరి రోజు భోగ భాగ్యాలను ఇచ్చే పండుగ ప్రత్యేకత సంక్రాంతి ముందు రోజు భోగి మంటలు నిర్వహిస్తారు. రాజ్యలక్ష్మి కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పూరగొండ రమేష్, ప్రధాన కార్యదర్శి దబ్బెట శంకర్ ఆధ్వర్యంలో జరిగిన భోగి మంటలు వేడుకలో తెల్లవారుజామునే కుటుంబ సభ్యులు స్నానాలు ఆచరించి సాంప్రదాయ దుస్తులు ధరించి భోగిమంటలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ నాయకులు తోట శ్రీనివాస్, బాసాని వేణు, మేకల శ్రీనివాస్,చిప్ప రవి, గాదె సమ్మయ్య, ఆత్మకూరి శ్రీనివాస్, కట్ల రాజయ్య, శంకరయ్య, నాగరాజు, మహిళలు స్వప్న స్వరూప, సుస్మిత, రజిత, రమ, స్వప్న, స్వరూప, కవిత కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎల్అండ్‌టి చెర్మన్ జుగుప్సపరమైన వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటు

**- రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చెర్మన్, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్**
**-ఎల్అండ్‌టి చెర్మన్ సుబ్రహ్మణ్యం వ్యాఖ్యలను ఖండిస్తూ దిష్టిబొమ్మ దహనం**

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఎల్అండ్‌టి చెర్మన్ సుబ్రహ్మణ్యం ఉద్యోగులు వారానికి 90 గంటలు పని చేయాలని, ఇంట్లో ఎంత సేపు భార్యల మొకాలు చూస్తూ కుర్చుంటారని జుగుప్సపరమైన వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటని, దీన్ని యావత్ సమాజం వ్యతిరేకించాలని రాష్ట్ర కనీస వేతన సలహా మండలి ౘెర్మన్, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అన్నారు. ఎల్అండ్‌టి ౘెర్మన్ సుబ్రహ్మణ్యం వ్యాఖ్యలను ఖండిస్తూ గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో దిష్టిబొమ్మ దహనం సోమవారం దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు వారానికి 90 గంటలు పని చేయాలని, ఇంట్లో ఎంత సేపు భార్యల మొకాలు చూస్తూ కూర్చుంటారని ఎల్అండ్‌టి చెర్మన్ సుబ్రహ్మణ్యం చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిరచారు. బాధ్యతాయుతమైన స్థాయిలో ఉండి ఇలా మాట్లాడడం సరికాదని, సగటు ఉద్యోగుల కన్నా 534 శాతం ఎక్కువ జీతం తీసుకుంటూ ఉద్యోగులకు మాత్రం మాములు జీతాలు ఇస్తూ వారానికి 90 గంటలు పని చేయాలని అనటం సిగ్గుచేటని విమర్శించారు. దేశంలో కొన్ని కార్పొరేట్ సంస్థలు వాటి అధిపతులు బ్యాంకుల దగ్గర కోట్ల రుణం తీసుకొని ఎగ్గొట్టడమే కాకుండా అనేక అనేక రాయితీలు పొందుతూ కార్మికుల విషయం వచ్చే ప్రతి ఉద్యోగి వారానికి 48గంటలు పని చేయాలని చట్టం చెబుతుంటే... చట్టానికి విరుద్ధంగా వారానికి ఒకడు 70 గంటలు, మరొకడు 90 గంటలు పని చేయాలని చెప్పే చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని కోరారు. యావత్ సమాజం దీన్ని వ్యతిరేకించాలని, అనేక ఉద్యమాల ఫలితంగా ఎంతోమంది కార్మికుల త్యాగాల ఫలితంగా రోజుకి 8 గంటల పని వేళల హక్కు సాధించామని, ఇప్పుడు కార్పొరేటర్ ఉద్యోగులను మళ్లీ బానిసలుగా చేయాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌లు నరసింహ రెడ్డి, ధర్మపురి, జనరల్ సెక్రటరీ వంగా లక్ష్మీపతి గౌడ్, జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్, జిల్లా అధ్యక్షులు వడ్డేపల్లి దాస్, వైస్ ప్రెసిడెంట్ సదానందం, రీజినల్ జనరల్ సెక్రటరీ ఆరేపల్లి శ్రీనివాస్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం కృష్ణ, ఆర్జీ 2 వైస్ ప్రెసిడెంట్ కొత్త సత్యనారాయణ రెడ్డి, ఐఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్ మోహన్, సెంట్రల్ సెక్రటరీ నవీన్ కుమార్, బ్రాంచ్ సెక్రటరీలు గుండేటి శ్రీనివాస్, ఎదులాపురం శ్రీనివాస్, నాయకులు శ్రీనివాస్, వెంకటేష్, రాకేష్, బుచ్చిరెడ్డి, బర్ల మనోహర్, తాటి రాజయ్య, నహీం తదితరులున్నారు.

## ఘనంగా రంగనాయకుల స్వామి కళ్యాణం

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



ధనుర్మాసాన్ని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీ పెరిక గిద్దె ఆంజనేయస్వామి ఆలయంలో సోమవారం గోదా రంగనాయకుల స్వామి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. పవిత్రమైన ధనుర్మాసం సందర్భంగా ఈ నెల రోజులుగా వైష్ణవ ఆలయాల్లో తిరుప్పావై వ్రత పూజలు కొనసాగుతుండగా చివరి రోజున గోదా కళ్యాణం చేయడం ఆనవాయితీ కాగా ఇందులో భాగంగా సోమవారం ఆంజనేయస్వామి ఆలయంలో కళ్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఆలయ చైర్మన్ ఆకుల రామేశ్వర్ రెడ్డి విజయలక్ష్మి , కత్తర్ల పోచమల్లు స్వరూప, మెంగని చంద్రశేఖర్ రాధా, సంతోష్ రేణుకా, సాదుల సుగుణాకర్, గొట్టం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు

కాల్వశ్రీరాంపూర్ . ప్రభాతవార్త:



మండల కేంద్రంలో ముదిరాజ్ కులస్తులు సోమవారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఇంటింటా దీపాలతో బోనం ఎత్తుకొని డప్పు సప్పులతో శివసత్తుల పూనకాలతో ర్యాలీగా వెళ్లి పోచమ్మ తల్లికి బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రాణ వేణ శ్రీనివాస్ తో పాటు ముదిరాజ్ సంఘం నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గోదారంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రంలో సోమవారం రోజున శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో,ప్రధాన అర్చకుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామి వారి కళ్యాణాన్ని భక్తులు కనుల పండుగగా తిలకించారు. ఋత్వమూర్తులకు ప్రధాన అర్చకులు వేదమంత్రాల సాక్షిగా కళ్యాణము జరిపించారు.ఇందులో భాగంగా తాజా మాజీ సర్పంచ్ ధారబోయిన నరసింహం మంగళ సూత్రం,ఉప సర్పంచ్ కొప్పుల మహేష్ పట్టు వస్త్రాలు, తలంబ్రాలను సమర్పించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి,ఆలయ కమిటీ అధ్యక్షులు కొంజర్ల వెంకటయ్య, కమిటీ సభ్యులు గంగిపల్లి రవి, మల్లెత్తుల కొమురయ్య,తమ్మనవేణి మల్లేశం, ఖమ్మం సతీష్,అమరగాని ప్రదీప్,కొమ్ము ఐలయ్య,ఆవుల మల్లేశం,ఆవుల ఐలయ్య, మారం రఘు,మల్లెత్తుల నరసయ్య, వేముల కిరణ్,తుమ్మరాజు, కోడూరు మహేష్,తాటిపల్లి రాయలింగం,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సతీష్ మరణం పట్ల ఎఐటియుసి సంతాపం

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 11వ ఇంక్లయిన్‌లో విధులు నిర్వహిస్తున్న గిన్నారపు సతీష్, ఆయన కుమారుడు సోమవారం తెల్లవారుజామున గోదావరిఖనిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల ఎఐటియుసి పక్షాన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, జిఎం కమిటీ మెంబర్ సిద్దమల్ల రాజు, పిట్ సెక్రటరీ నాయిని శంకర్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ గొడిశల నరేష్, నాయకులు చెప్యాల భాస్కర్, తాళ్ళపెల్లి శ్రీనివాస్, కీర్తి శేఖర్ సంతాపం వ్యక్తం చేశారు. సతీష్ మరణం వార్త విని గోదావరిఖని ప్రభుత్వ హాస్పిటల్‌లో సతీష్, అతని కుమారుడు పార్థివ దేహాలను సందర్శించి వారు నివాళులు అర్పించారు. సతీష్ మరణం పట్ల వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అదేవిధంగా ఈ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ సతీష్ కుటుంబ సభ్యులు కోలుకోవాలని వేడుకున్నారు.

## ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

ప్రభాతవార్త, ఎలిగేడు:



మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గ్రామ కమిటీని సోమవారం ఎలిగేడు మండలం దూళికట్ట గ్రామంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు ప్రెసిడెంట్ గా ఇరుగురాల రమేష్ వైస్ ప్రెసిడెంట్ గా ఇరుగురాల విజయ్ సెక్రటరీగా సుంకనపల్లి కిరణ్ కుమార్ జాయింట్ సెక్రటరీగా ఇరుగురాల కుమార్ కోశాధికారిగా ఇరుగురాల రమేష్ ఆర్గనైజర్ గా ఇరుగురాల వంశీని ఎన్నుకున్నారు

## లాల పల్లెలో శ్రీ మల్లికార్జున స్వామి ఉత్సవాలు ప్రారంభం

ప్రభాతవార్త ఎలిగేడు:



ఎలిగేడు మండలం లాల పల్లె గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా సోమవారం దిష్టికుంభం కార్య క్రమంలో ఉత్సవాలను ప్రారంభించినట్లు శ్రీ మల్లికార్జున దేవస్థానం చైర్మన్ కొప్పెర రాజేశ్వర్ రెడ్డి తెలిపారు బుధవారం పెల్లి పట్నం శుక్రవారం నాగవెల్లి పట్నం నిర్వహిస్తామని ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకోవాలని కోరారు

## కొండగట్టులో ఘనంగా గోదాదేవి కళ్యాణ మహోత్సవం

....హాజరైన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**మల్యాల, ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయం స్వామి ఆలయంలో సోమవారం శ్రీ గోదా రంగనాథుల కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో శ్రీ స్వామివార్లను పల్లకి లో ఎదుర్కొని ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై శ్రీ స్వామి వారలను దర్శించుకున్నారు, కార్యక్రమంలో ఆలయ ఈవో వై అంజయ్య తోపాటు అర్చకులు, మండలంలోని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు,



## పద్మశాలి సంఘం క్యాలెండర్ ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

మల్యాల, ప్రభాతవార్త

మల్యా లమండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్ ను సోమవారం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆవిష్కరించారు, కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు మల్క మల్లయ్య తోపాటు కార్యవర్గ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## చైన్ స్నాచింగ్ యత్నానికి పాల్పడిన నిందితుల అరెస్ట్

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలం రామన్నపేట గ్రామానికి చెందిన ఓ మహిళ తన పంట పొలంలో పనుల్లో ఉండగా, చైన్ స్నాచింగ్ యత్నానికి పాల్పడిన రాజా న్నర గ్రామం కు చెందిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు, ఈ మేరకు సోమవారం మల్యాలలో పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ నీలం రవి, మల్యాల ఎస్సై నరేష్ కుమార్ వివరాలను వెల్లడించారు, రామన్నపేటకు చెందిన వెలుమ సుగుణమ్మ అనే మహిళ నూకపల్లి శివారులో గల తమ పొలం వద్ద నీరు పెట్టడానికి వెళ్ళగా, మండలంలోని రాజా రా న్న కు చెందిన శివరాత్రి రాజేశం, జగన్, అనే ఇద్దరు వ్యక్తులు చైన్ స్నాచింగ్ యత్నానికి పాల్పడగా, మహిళ ఫిర్యాదు మేరకు నిందితులను ఎస్సార్ ఎస్పీ కాలువ వద్ద వద్ద అరెస్టు చేసినట్లు , వీరి వద్ద ఒక బైకు రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ నీలం రవి తెలిపారు,

## రాష్ట్ర ప్రజలకు భోగి, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 13** రాష్ట్ర ప్రజలకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికి సంక్రాంతి పండగ సందర్భంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమా టోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు తెలుపుతూ భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ప్రతీ ఒక్కరు భక్తిశ్రద్ధలతో, కుటుంబ సమేతంగా జరుపుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. మన దగ్గర ఉన్నదాన్ని నలుగురితో పంచుకోవడమే అసలైన సంక్రాంతి పండగ పరమార్ధమని గుర్తు చేసిన మంత్రి. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమం, సుపరిపాలన ప్రగతిపథంలో ముందుకు సాగుతున్న తరుణంలో.. ప్రజలంతా స్వేచ్ఛా సౌభాగ్యాలతో సంబురంగా సంక్రాంతిని జరుపుకోవాలని ఈ సంక్రాంతి పండగ తెలంగాణ బిడ్డల జీవితాల్లో కొత్త వెలుగులను ప్రసాదించాలని ఆకాంక్షించిన మంత్రి ప్రజాస్వామ్యబద్ధంగా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ప్రజాప్రభుత్వానికి దేవుడి ఆశీస్సులు సంపూర్ణంగా ఉండాలని కోరుకుంటున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

## నేత్రపర్వంగా గోదా రంగనాయక స్వామి కళ్యాణ మహోత్సవం

కట్టంగూర్, జనవరి 13, ప్రభాత వార్త



పవిత్ర ధనుర్మాస మహోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం రాత్రి మండల కేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో శ్రీ గోదా రంగనాయక స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవోపేతంగా జరిగింది. లోక కళ్యాణార్థం గత ఐదేళ్లుగా ఆలయంలో అమ్మవారి కల్యాణోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహిసు న్నారు. కళ్యాణోత్సవం పురస్కరించుకొని ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తొ లు త పుణ్య వాచనంతో పూజలు ప్రారంభించి ఆ తరువాత స్వామివారికి అమ్మవారికి పంచామృత అభిషేకాలు చేసిఎదుర్కోలు మహోత్సవాన్ని నిర్వహించారు.. సాయంత్రం గోదూళి వేళ గోదా రంగనాయక స్వామిక వారి కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ పూజారి శ్రీరాముడు శ్రీనివాసు శర్మ, వారు తనయుడు పంచాంగ కర్త అశ్విన్ కార్తీక్ శర్మనా ఆధ్వర్యంలో ఘనంగా జరిపించారు. వేద మంత్రం చరణ మధ్య నిర్వహించిన కళ్యాణ క్రతువులో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కళ్యాణోత్సవం పై రెడ్డిపల్లి సైదులు సైదమ్మ, పడవేరు ఉపేందర్ ఉ నీషా దంపతులతోపాటుబండారు యాదయ్య, అరుణ్ కుమార్, క దవేరు మల్లికార్జున్, కోమటి భాస్కర్, మీలా వేణు మాధవ్, రాపోలు వెంకన్న, గుండు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నారాయణరెడ్డి మృతి పట్ల సంతాపం

నార్కట్‌పల్లి, జనవరి 13 ప్రభాతవార్త

అక్కెనపల్లి గ్రామానికి చెందిన శ్యామల నారాయణరెడ్డి అకాల మరణం చెందడం పట్ల బీఆర్ఎస్ నాయకులు మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య సంతాపం తెలిపారు.ఆయన వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు మృతిని పార్థివ దేహాన్కి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

## ఉజ్జిని వాసుదేవరావు మృతి బాధాకరం

చింతపల్లి,జనవరి13,ప్రభాతవార్త:

చింతపల్లి మండలం ఘడియ గౌరారం గ్రామానికి చెందిన ఉజ్జిని వాసుదేవరావు మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు.సోమవారం ఘడియగౌరారం గ్రామంలో వాసుదేవ రావు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు ఉజ్జయిని విద్యా సాగర్‌రావు, పూల యాదయ్యయ, బాదేపల్లి నీరంజన్,జక్కుల వెంకటయ్య, తదితరులు ఉన్నారు.




## జ్ఞాన సరస్వతి ఆలయంలో పల్లకిసేవ

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణములోని జ్ఞాన సరస్వతి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా పల్లకి సేవ నిర్వహించారు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ అమ్మవారి ని భక్తితో కొనియాడుతూ అమ్మవారి పల్లకి సేవలో భక్తులు నిమగ్నమయ్యారు జ్ఞాన సరస్వతి ఆలయంలో ఉదయం నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ భాష్యం నవీన్ కుమార్ అమ్మవారికి అభిషేకాలు ప్రత్యేక పూజలను నిర్వహించారు భక్తులకు ఆశీర్వచనాలను అందజేశారు ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు భక్తులు అన్న తీర్థ ప్రసాదాలను స్వీకరించారు

## గ్రంథాలయ వీధిలో భోగి మంటలు

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణంలోని గ్రంథాలయ వీధిలో భోగిమంటలను వెలిగించారు ఈ మేరకు ఆ ప్రాంత ప్రజలు ఉదయకాలమునే లేచి భోగి మంటలను వెలిగించి వారి ఇళ్లల్లో ఉన్న పాత వస్తువులను మంటలో వేసి సంస్కృతి సాంప్రదాయాలను చాటిచెప్పారు భోగిమంటలతో చలికాచు కుంటూ ఆటపాటలతో ఆనందాలను వెలిబుచ్చారు

## యువత క్రీడల్లో రాణించాలి

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

కట్టంగూర్,జనవరి 13, ప్రభాతవార్త

యువత క్రీడల్లో రాణించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, సోమవారం కట్టంగూర్ మండలంలోని మునుకుంట్ల, పందెనపల్లి గ్రామాల్లో నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ క్రీడల ద్వారా యువతలో మానసిక ప్రశాంతతతో పాటు శారీరక, మానసిక ప్రశాంతత చేకూరు తుందన్నారు. యువత మంచి క్రీడాకారులుగా ఎదిగి గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అనంతరం పందెనపల్లి గ్రామంలో జరుగుతున్న మల్లన్న స్వామి బోనాల పండుగకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పీసీసీ డెలిగేట్, మాజీ జెడ్పిటిసి సుంకరబోయిన నరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, మాజీ ఎంపీపీ రెడ్డిపెల్లి వెంకటమ్మ సాగర్, మాజీ సర్పంచులు గడుసు శంకర్ రెడ్డి, అయితగోని నారాయణ, గద్దపాటి దానయ్య, గద్దపాటి సీతమ్మ రాములు, బాలంజనేయ స్వామి గుడి ఛైర్మెన్ కుంభం విజయ్ కుమార్ రెడ్డి, పందెనపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు గద్దపాటి వెంకన్న, కుంభం అనిల్ రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ గోదా రంగనాథుల స్వామి కళ్యాణం

**కళ్యాణంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

చందుర్తి జనవరి 13 ప్రభాతవార్త:



చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ గోదా దేవి రంగనాథుల స్వామి వారి కళ్యాణం సోమవారం వైభవంగా, కన్నుల పండవగా జరిగింది, ఈ కళ్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.. ప్రభుత్వ విప్ కు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు, స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా ఇక్కడికి వచ్చి స్వామి వారి కళ్యాణంలో పాల్గొనడం జరుతుందన్నారు.. ఆ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. ప్రజలకు భోగి, మకర సంక్రాంతి, కనుమ శుభాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం నాయకులు పులి సత్యం గౌడ్, గోట్టె ప్రభాకర్,దొంగరి భూమయ్య,వంటి ప్రసాద్, మల్లారపు రాజయ్య, దారం చంద్రం, ఈసారి శ్రీనివాస్, నాగుల శంకర్,అభిలాష్ పాల్గొన్నారు.

# ప్రధాని మన్ననలను పొందిన ఒగ్గు డోలు, బోన విన్యాస విద్యార్థులు

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



ఢిల్లీలో వీర్ బాల్ దివాస్ ద్వార 2024 సంవత్సరంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో శరత్ సుంకరి బోనాల కోలాటం శిక్షకులు, పెరల్స్ ఆర్ట్స్ క్రియేషన్స్ వ్యవస్థాపకులు ఆధ్వర్యంలో అవకాశం పొంది, మన తెలంగాణ మట్టి కళారూపం అయిన ఒగ్గుడోలు, బోన విన్యాసం కార్యక్రమాలను ఢిల్లీలో ప్రదర్శించి ప్రధాని నరేంద్ర మోడీ మన్ననలను పొంది, మన తెలంగాణ గౌరవాన్ని చాటిచెప్పిన కళాకారుల బృందానికి సోమవారం వేములవాడ బిసి సాధికారిత సంఘం పక్షాన సంఘ భవనంలో ఘనంగా ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. కళాకారులకు జరిగిన సన్మాన కార్యక్రమం అనంతరం జరిగిన సమావేశంలో రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య గారు మాట్లాడుతూ.... ఢిల్లీలో ప్రదర్శనలు ఇచ్చి ప్రధాని మన్ననలను పొందిన కళాకారులను సన్మానించి వారిని అభినందించారు. కళాకారుల కార్యక్రమాల నిర్వహణ కోసం, కలల అభివృద్ధి కోసం తనవంతు సహాయ, సహకారాన్ని అందిస్తానన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం కన్వీనర్ పొలాస నరేందర్ మాట్లాడుతూ.... కళాకారులకు సహకారం లేక రోజు,రోజుకు కలలు అంతరించిపోతున్నాయి, అంతరించిపోతున్న కళలకు, కళాకారులకు పూర్వ వైభవం రావాలంటే ప్రభుత్వం కళాకారుల సంక్షేమం కొరకు అధికంగా నిధులు కేటాయించాలని నరేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సాధికారిత సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గాజుల బాలయ్యతో పాటుగా, పట్టణ అధ్యక్షులు తూపుకారి సత్యయ్య, ప్రధాన కార్యదర్శి ఇల్లందుల వెంకటేష్, అధికార ప్రతినిధి మైలారం రాము, పిన్నింటి హన్మాండ్లు కార్య నిర్వహణ కార్యదర్శి, గోగికారి సత్యం ఉపాధ్యక్షులు, మహ్మద్ సంధాని కార్యదర్శి, పట్టణ బీసీ సాధికారిత సంఘ కార్యదర్శులు కుంభం రవీందర్, చేను హెలపాతి, మంతెన దుర్గేష్, బుర్గుపెల్లి రామస్వామి, కంసాని శ్రీధర్, లక్ష్మీ నారాయణ లతో పాటుగా , సన్మాన గ్రహీతలు చిన్నారులు ధీకొండ రాజశేఖర్, ధీకొండ విష్ణువర్ధన్, ధీకొండా అంజిత్ కుమార్, ధీకొండ రితిక, ధీకొండ హర్షవర్ధన్, ధీకొండ సిద్దార్థ, పబ్బల అక్షిత్ కుమార్, దయ్యాల అభిరామ్, దయ్యాల మధు, ధీకొండ రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు రంగులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు తోటరాజు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



సంక్రాంతి పండుగ సందర్భంగా వేములవాడ పట్టణంలోని నాలుగ వ వార్డ్ లో మహిళలకు కాంగ్రెస్ నాయకులు తోటరాజు రంగులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, ప్రజలు ఆనందోత్సవాల మధ్య సంక్రాంతి పండుగ జరుపుకోవాలని కోరారు. అలాగే పంటలు మంచిగా పండి రైతులకు లాభాలు చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## కిష్టంపేట, జోగాపూర్ లో ముగ్గుల పోటీలు

చందుర్తి జనవరి 13 ప్రభాతవార్త :

మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకొని చందుర్తి మండలంలో జోగాపూర్, కిష్టంపేట గ్రామాల్లో సోమవారం ముగ్గుల పోటీలను నిర్వహించారు, కిష్టంపేట గ్రామాల్లో స్వేచ్ఛ యూత్, మిత్ర యూత్ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు, విజేతలు పల్లె చైత్ర, నీరటి పూర్ణిమ, సౌజన్యలకు బహుమతులు అంద జేశారు, ఈ కార్యక్రమంలో నాయకులు పోతుగంటి రంజిత్ గ్రామస్తులు యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## చందుర్తిలో బిజెపి బైక్ ర్యాలీ

-భారీగా తరలివచ్చిన కార్యకర్తలు

చందుర్తి జనవరి 13 ప్రభాతవార్త :



చందుర్తి మండల కేంద్రంలో బిజెపి పార్టీ శ్రేణులు సోమవారం మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు, బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ పిలుపుమేరకు నూతనంగా ఎన్నికైన బిజెపి మండల శాఖ అధ్యక్షులు మొకెలే విజేందర్ ఆధ్వర్యంలో 100 మంది కార్యకర్తలు మోటార్ సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు విజేందర్ మాట్లాడుతూ చందుర్తి మండలం లో బిజెపి పార్టీని పూర్తిస్థాయిలో బలోపేతం చేస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి జిల్లా అధ్యక్షుని సహకారంతో కృషి చేస్తానని తెలిపారు, ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు హనుమయ్య చారి,వెంకట్ రెడ్డి,బోర్ గాయ కమలాకర్,తిరుపతి, మల్లేశం, లోకోజి సతీష్, శ్రీనివాస్, శిరిడీ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా గోదాదేవి రంగనాథ స్వామివార్ల కళ్యాణం

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

వేములవాడ రాజన్న ఆలయానికి దత్తత ఆలయమైన నాంపల్లి శ్రీలక్ష్మీ నరసింహా ఆలయంలో సోమవారం గోదారంగనాథుల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. కన్య దాతలు రాజ కొండ విజయసింహా చారి దివ్య దంపతులు వ్యవహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి కళ్యాణాన్ని తిలకించి సేవలో తరించారు. అర్చకులు రామాచార్యులు మాట్లాడుతూ.... 600ఏండ్లుగా పుష్య మాసంలో గోదాదేవి కళ్యాణం చేస్తున్నట్లు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి దివ్య కళ్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అధికారులు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయాన్ని రంగు రంగుల పుష్పాలతో అలంకరించారు. ఆలయ పరివేక్షకులు గుట్ట రాజు, ఆలయ ఇంచార్జీ నుకూరి నరేందర్, అధికారులు ఉన్నారు.

# వేములవాడ వార్త



## నాంపల్లిలో ఘనంగా శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి వార్ల కళ్యాణం

వేములవాడ రూరల్ ప్రభాతవార్త :



వేములవాడ రాజన్న ఆలయ దత్తత ఆలయమైన నాంపల్లి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో సోమవారం గోదారంగనాథుల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. కన్య దాతలు రాజ కొండ విజయసింహ చారి దివ్య దంపతులు వ్యవహించారు.ఈ కార్యక్రమనికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి కళ్యాణాన్ని తిలకించి శ్రీ స్వామివారి సేవలో తరించారు.అర్చకులు రామాచార్యులు మాట్లాడుతూ 600ఏండ్లుగా పుష్య మాసంలో గోదాదేవి కళ్యాణం చేస్తున్నట్లు తెలిపారు.అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి దివ్య కళ్యాణాన్ని తిలకించి..తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అధికారులు అన్నదానం ఏర్పాటు చేశారు.ఆలయాన్ని రంగు రంగుల పుష్పాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పరివేక్షకులు గుట్ట రాజు,ఆలయ ఇంచార్జ్ నరేందర్,అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## వేములవాడ అయ్యప్ప ఆలయంలో మకర జ్యోతి దర్శనానికి ఏర్పాట్లు పూర్తి

అధిక సంఖ్యలో భక్తులు తరలిరావాలని

కోరిన ఆలయ కమిటీ అధ్యక్షులు కొండ దేవయ్య

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

వేములవాడ పట్టణ ప్రజలకు అయ్యప్ప స్వామి భక్తులకు వేములవాడ అయ్యప్ప స్వామి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు కొండ దేవయ్య మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారుసోమవారం వేములవాడ అయ్యప్ప ఆలయంలో కొండా దేవయ్య మాట్లాడుతూ మకర సంక్రాంతిని పురస్కరించుకొని మంగళవారం అయ్యప్ప స్వామి ఆలయంలో శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు తోపాటు అభిషేకలు నిర్వహిస్తామని, అలాగే సాయంత్రం మకర జ్యోతి దర్శనం ఉంటుందని ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు, ప్రజలు పాల్గొని మకర జ్యోతి దర్శనం చేసుకోవాలని కోరారు.

## అనుపురం గ్రామంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రం మధు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

సంక్రాంతి పండుగ సందర్భంగా వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామంలో బిజెపి సీనియర్ నాయకులు ఏర్రం నర్సయ్య జ్ఞాపకార్థం, వారి తనయుడు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రం మధు ఆధ్వర్యంలో అనుపురం గ్రామ పంచాయతీ ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని, అలాగే పిల్లలకు చదువు తోపాటు సంస్కృతి సాంప్రదాయాలు తెలియజేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎర్రం మహేష్, నాయకులు, కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు..



## సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో లో భోగి పండుగ

రామగిరి ప్రభాతవార్త :



రామగిరి మండలం సెంటినరీ కాలనీలో సింగరేణి యువబలగం ఆధ్వర్యంలో సోమవారం తెల్లవారుజామున భోగి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో టీటూ ఫస్ట్ లైన్ లో కార్మికుల కుటుంబ సభ్యులతో కలిసి భోగి మంటలు ఏర్పాటు చేయడం జరిగింది.అనంతరం యువబలగం టీం సభ్యులు మాట్లాడుతూ మకర సంక్రాంతి పండుగకు ముందు రోజు వచ్చే భోగి పండుగ సందర్భంగా పిడకలను, కట్టెలను పాత వస్తువులను భోగి మంటల్లో వేసి వేడుకలను ప్రారంభిస్తారు అన్నారు. ఈ భోగి మంటల్లో మీ యొక్క పీడ కలల్ని వదిలేసి కొత్త జీవితాన్ని ప్రారంభించాలని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బుడిగే క్రాంతి,మేకల మారుతి,సతీష్,గుండం సురేష్, సదానందం, హరిబాబు, అఖిల్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి

**5016 అందజేసిన మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు**

రామగిరి ప్రభాత వార్త:

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామం పంచాయతీ పరిధిలో సోమవారం శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. గురుస్వాములు ప్రకాశం, ఓసీపీ2 విశ్రాంత ఉద్యోగి రమణారెడ్డి, 13 మంది అయ్యప్ప స్వాములు కొండు వేణుగోపాల్, కెక్కర్ల మోహన్, ఏకుల సతీష్, వేగోలపు కుమార్, అబ్బు తిరుపతి, సల్పాల సురేష్, రంజిత్, కేక్కర్ల వెంకటేష్, బబ్లు, గణేష్, రాజేష్, మణికంఠ తదితరులకు ఇరుముడి కట్టారు. గ్రామ బి.ఆర్.ఎస్ అధ్యక్షులు బాద్రావు ప్రశాంత రావు అన్న ప్రసాద వితరణ చేయగా, మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు రూ.5 వేల నగదును అయ్యప్ప లకు అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు శంకేషి రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్,మాజీ ఎంపీటీసీ దర్ముల సంపత్, మాజీ రైతు బంధు అధ్యక్షులు మ్యాదరవేన కుమార్, కాపరబోయిన భాస్కర్, మండల బీజేవైఎం అధ్యక్షులు కొండు లక్ష్మణ్, స్థానికు నాయకులు వేగోలపు మల్లయ్య, సందవేణ కుమార్, దామేర శ్రీనివాస్, గుమ్మడి ప్రసాద్, కొండువేణు మాధవ్, దర్ముల సాయి చరణ్, చిదురల శివ శంకర, వర్రప్రసాద్, మహేష్, బాద్రపు రంగయ్య,గుండయ్య, ముజీబ్ భాయ్, మెదగొండ.రాజన్న,ముక్కెర. మనిదీప్ ముక్కెర, మేకల రమేష్, బైన సతీష్, సుంక మధుకర్, సోమేష్, కార్తీక్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో ఘనంగా గోదాదేవి రంగనాధుల కళ్యాణ మహోత్సవం

**- అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తజనం**

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి అనుబంధ దేవాలయమైన శ్రీ వేణుగోపాల స్వామివారి ఆలయంలో గోదాదేవి రంగనాథ స్వామివారి కళ్యాణం అత్యంత వైభవంగా సోమవారం రాత్రి జరిగింది. అర్చకులు వేద పండితులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు అనంతరం కళ్యాణ తంతును నిర్వహించారు. రాచకొండ భాను చారి క్రాంతి దంపతులు కన్యదాతలుగా వ్యవహరించారు. ప్రతి సంవత్సరం పుష్య మాసంలో గోదాదేవి రంగనాదుల స్వామి వారి కళ్యాణం శాస్త్రోక్తంగా జరిపిస్తున్నట్లు అర్చకులు తెలిపారు. స్థానావారి అప్పల భీమా శంకర్, నమిలికొండ రాజేశ్వర శర్మ, ధూమాల నాగరాజు, వేద పండితులు, ఆలయ ఏఈఓ బ్రాహ్మణగారి శ్రీనివాస్, ఆలయ పర్యవేక్షకులు గుట్ట రాజు, ఇన్స్పెక్టర్ రాజేశ్వర్, సురేష్, ఆలయ సిబ్బంది ఉన్నారు.

## వెయ్యి గొంతులు లక్ష డప్పులు సన్నాహక సదస్సు

మల్లాపూర్, ప్రభాతవార్త:



ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో వెయ్యి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమానికి పిలుపునిచ్చిన సందర్భంగా.. కళాకారుల జిల్లా అధ్యక్షుడు మారంపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో సోమవారం మాదిగ కుల సంఘ సభ్యులను కలిసి.. ఫిబ్రవరి 7న జరిగే కార్యక్రమానికి కులబాంధవులు తరలి రావాలని తెలిపారు .ఈ సందర్భంగా కమిటీని వేయడం జరిగింది. 30 ఏళ్లుగా జరుగుతున్నటువంటి సామాజిక న్యాయ పోరాటానికి మద్దతుగా నిలిచినటువంటి బిసి, ఓసి, ఎస్టి మేధావులకు కళాకారులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎర్ర రమేష్, కోరుట్ల పట్టణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మోర్తాడ్ రాజశేఖర్, అంబేద్కర్ సంఘాల మేడిపల్లి మండల అధ్యక్షుడు బంగారు దీపక్, కోరుట్ల మండల మాదిగ కుల సంఘాల అధ్యక్షుడు ఎర్ర శంకర్, చిట్టాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కడకుంట్ల సాయన్న, ధోనిపాల నరేష్, తొర్తి హనుమంతు, కడకుంట్ల రాజం, తొర్తి హరీష్, సింగారపు అభిషేక్ మరియు మాదిగ కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## గాడిద పై చిత్రపటాన్ని ఊరేగించి వినూత్న నిరసన తెలిపిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అనుచరులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి .కౌశిక్ రెడ్డి జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పైన ఆదివారం కరీంనగర్ లో చేసిన అనుచిత వాక్యలు,అనుచిత ప్రవర్తనకు నిరసనగా జగిత్యాల జిల్లా కేంద్రంలో గాడిద పై పాడి కౌశిక్ రెడ్డి చిత్ర పటాన్ని ఊరేగించి కౌశిక్ రెడ్డి కి వ్యతిరేకంగా నినాదాలు చేసి,కౌశిక్ రెడ్డి అనుచిత ప్రవర్తనను ఖండించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అనుచరులు,కాంగ్రెస్ నాయకులు.

## ప్రెస్ క్లబ్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన మంత్రి

మేడిపల్లి/భీమారం, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ క్యాలెండర్ను ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో సోమవారం రోజున ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజలను నిరంతరం చైతన్యా పరుస్తున్న పాత్రికేయ మిత్రులకు ఎల్లవేళలా మా ప్రభుత్వ సహాయ సహకారాలు ఉంటాయని అన్నాడు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గంలో మండల ప్రజల యొక్క సమస్యలను పత్రికా ముఖంగా ఎల్లవేళలా తెలియజేస్తూ ప్రజలకు ప్రభుత్వ సేవలు అందేలా చేస్తున్న పత్రిక మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చింతగింది లక్ష్మీపతి, ప్రధాన కార్యదర్శి మార్గ మహేష్, వైస్ ప్రెసిడెంట్లు పుల్లూరు దేవయ్య, మహమ్మద్ రహీం, కోశాధికారి చిరంజీవి, గౌరవ అధ్యక్షులు ఎదిలాపురం దయాకర్, పుప్పాల రామ్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, పల్లికొండా గణేష్, బక్కురి నరేష్, మహమ్మద్ రఫీ, దోమల ప్రేమ్ కుమార్, అందె అశోక్, నీలగిరి ప్రవీణ్ రావు లు పాల్గొన్నారు.

# మంథని వార్త

## సంక్రాంతి ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం


మంథనిరూరల్ ప్రభాతవార్త:



సంక్రాంతి పండగ సందర్భంగా మంథని మున్సిపల్ పరిధి శ్రీరాంనగర్ లో యూత్ కాంగ్రెస్ నాయకుడు కెక్కర్ల మారుతి గౌడ్, రిమ్మలపూడి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మున్సిపల్ చైర్పర్సన్ పెంద్రు రమ సురేష్ రెడ్డి సోమవారం బహుమతులు ప్రదానం చేశారు. సంక్రాంతి పండగ వైభవాన్ని చాటేలా ముగ్గులు వేసిన మహిళలను ఈ సందర్భంగా వారు అభినందించారు. ప్రథమ బహుమతి కె.శ్రీజ, ఎన్.స్రవంతి, ద్వితీయ బహుమతి దేవి, స్వరూప, తృతీయ బహుమతి వర్ష, లిపిక, కోహిత, జాహ్నవిల జట్లు గెలుపొందగా, వారికి బహుమతులు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు నక్క నాగేంద్ర శంకర్, మాజీ సర్పంచ్ వొడ్నాల శ్రీనివాస్, నాయకులు పేరవేన లింగయ్య, పెంటరి రాజు, ఆకుల శ్రీనివాస్, జాని, తదితరులు పాల్గొన్నారు. పెద్దమ్మ తల్లి ఆలయంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ప్రత్యేక పూజలు సంక్రాంతి పండగను పురస్కరించుకొని మంథని మండలం కాకర్లపల్లి గ్రామంలో గల పెద్దమ్మ తల్లి ఆలయంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మంథని మున్సిపల్ చైర్పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా నిర్వహించే పెద్దమ్మ తల్లి పట్నాల సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తరలివెళ్లి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ నక్క నాగేంద్ర శంకర్, నాయకులు పేరవేన లింగయ్య, కన్నవేన కుమార్ యాదవ్, ఓదెలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముజీబ్ భాయ్‌కి అయ్యప్ప స్వాములు సన్మానం

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం కల్వచర్లకు చెందిన బాబా మోటార్స్ యజమాని ఎండి ముజీబ్ భాయిని స్థానిక మాజీ ఎంపీటీసీ,అయ్యప్ప భక్తుడు ధర్ముల రాజా సంపత్ ఆధ్వర్యంలో భక్తులు ఘనంగా సన్మానించారు. మతసామరస్యానికి ప్రతీకగా ముజీబ్ తనకు తోచిన విధంగా అయ్యప్ప, హనుమాన్, శివ భక్తులకు, ఇతర భక్తులకు అన్న ప్రసాద వితరణకు నిధులు సహకరిస్తాడు.ఇదే క్రమంలో అయ్యప్ప స్వాములు ఇరుముడికి ఆయన హాజరు కాగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు శంకేషి రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, మాజీ రైతు బంధు అధ్యక్షులు మ్యాదరవేన కుమార్, కాపరబోయిన భాస్కర్, మండల బీజేవైఎం అధ్యక్షులు కొండు లక్ష్మణ్, స్థానికులు వేగోలపు మల్లయ్య, సందవేణ కుమార్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మవారికి సారె ఎదుర్కోలు కార్యక్రమం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

చైతన్య జిల్లా కేంద్రంలోని కోదండ రామాలయం ధరూర్ క్యాంపులో ధనుర్మాసం సందర్భంగా అమ్మవారి సారె ఎదుర్కోళ్ల కార్యక్రమము అంగరంగ వైభవంగా జరిపించబడింది

# మాజీ ఎంపీ మంద జగన్నాథం సేవలు మరువలేనివి

### ఘన నివాళిఅర్పించిన ఎంఆర్ పిఎస్ నాయకులు

ఎండపల్లి, ప్రభాతవార్త: మండలంలోని ఎం ఆర్ పి ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ మంద జగన్నాథంకు ఘన నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి మోతెం పల్లి సతీష్ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా,మండల ఎంఆర్ పిఎస్ అధ్యక్షులు చెన్న కుమారస్వామి మాదిగ మాట్లాడుతూ మాజీ ఎంపి మంద జగన్నాధం మరణం యావత్ దళిత సమాజానికి తీరని లోటు ఆయన సేవలు దళిత సమాజ అభివృద్ధికి ఎంతో పాటుపడ్డారు. ఎస్సి వర్గీకరణ గురించి ఎనలేని సేవలు చేసినటువంటి మంద జగన్నాధం ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతి,ప్రకటించి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలం కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు వడ్కాపురం రవి,మధు, రాజేష్,పవన్ ప్రవీణ్, దళిత నాయకులు బోయినీ భూమేష్, మాజీ వార్డు సభ్యులు, మహేష్, వంశీ, నవీన్, సీపెల్లి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



# హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని నందగిరి గ్రామంలో హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదిన సందర్భంగా సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలలో యువతి ఆసక్తిగా పాల్గొని రంగురంగుల ముగ్గులు వేశారు. మంచి ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతిగా గమాల కరుణ శ్రీ, ద్వితీయ బహుమతిగా మాల రమ్య ,ఐలవేణి సువర్ణ లు అందుకున్నారు. హెల్పింగ్ హాండ్స్ యూత్ ఆధ్వర్యంలో విద్యార్థులలో పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు గత సంవత్సరంలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఇరిగేషన్ ఏ ఈ ఈ ప్రణయ్ సహకారంతో ఆర్థిక సహాయం అందజేశారు. ప్రతి సంవత్సరం గ్రామంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పదవ తరగతి విద్యార్థులకు హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ ద్వారా ఆర్థిక సాయం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెగడపల్లి ఎస్సై సిహెచ్ రవి కిరణ్, నందగిరి సహకార సంఘం అధ్యక్షులు కర్ర భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గాజుల రాకేష్, నాయకులు బొంబాయి రాజిరెడ్డి, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన ముగ్గుల పోటీలు

గొల్లపల్లి ప్రభాతవార్త :



సంక్రాంతి పండుగ సందర్భంగా గొల్లపల్లి మండలంలోని మల్లన్న పేట గ్రామంలో యువ నాయకుడు ఆవారి చందు ఆధ్వర్యంలో గ్రామ ఆడపడుచులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రమ్య నాగేంద్ర, జమునారాణి హాజరయ్యారు పోటీలలో గెలుపొందిన ఆడపడుచులకు బహుమతులు అందజేశారు.మొదటి ,రెండవ బహుమతులు పట్టుచీరలు మూడో బహుమతిగా ప్రెషర్ కుక్కర్ ల ను గెలుపొందిన వారికి అందించారు. పోటీల్లో పాల్గొన్న మహిళలు, యువతులకు పార్టిసిపేషన్ బహుమతులు అందించారు. యువతులు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించిన ఆవారి చెందును అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ సంస్కృతి సాంప్రదాయాలు ఎంతో గొప్పవని వాటిని కాపాడుకుంటూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# శివ మార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజలు

పెగడపల్లి , ప్రభాతవార్త :




మండల కేంద్రంలోని శివ మార్కండేయ ఆలయంలో సోమవారం పౌర్ణమి పర్వదినం సందర్భంగా మార్కండేయ స్వామికి విశేషార్చనలు, అభిషేకాలు నిర్వహించారు. సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత పూజలను వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సత్యనారాయణ స్వామి విగ్రహాన్ని ఉంచి సామూహిక పారాయణం మధ్య పూజలను దంపతులు భక్తిశ్రద్ధలతో చేసి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ముత్తైదులకు పసుపు, కుంకుమలను అందించారు. పూజల అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు గాజుల నర్సయ్య, ప్రధాన కార్యదర్శి భోగ గంగాధర్, సంఘ నాయకులు మల్లేశం, భోగ రవి, భోగ అశోక్, మండల పద్మశాలి సేవా సంఘం గౌరవ అధ్యక్షులు భోగ భూమయ్య,, ఆలయ అర్చకులు గుండి రాజు శర్మ, గుండి అరుణ, మహిళా భక్తులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా పాలన కాదు ప్రజలను వంచించే పాలన

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జలంధర్

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ప్రజా పాలన పేరుతో ప్రజలను వంచిస్తు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రశ్నిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ నాయకులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని వారిపై కేసులు పెడుతు గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని మాజీ జెడ్పిటిసి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోస్కుల జలంధర్ అన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యాదాద్రి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి లు మీడియా సమావేశం లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల గురించి ప్రశ్నించినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదాద్రి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై దాడి చేసి పార్టీ కార్యాలయంలో ఫర్నిచర్ ధ్వంసం చేయటం హేయమైన చర్య అన్నారు. కరీంనగర్లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ రివ్యూ మీటింగ్లో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పార్టీ మారిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని ఏ పార్టీకి చెందిన ఎం ఎల్ ఏ వో చెప్పాలన్నందుకు బలవంతంగా సమావేశం నుంచి పోలీసులతో బయటకు పంపించటాన్ని తీవ్రంగా ఖండించారు కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన పేరుతో రాక్షస పాలన చేస్తున్నదని హామీలపై ప్రశ్నిస్తే కేసులు పెడుతు ప్రజల కోసం పోరాడే ప్రతిపక్షాన్ని గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నారుకు నిరం అందించలేక చేతులెత్తేసిందని ఇప్పటికైనా ప్రభుత్వం కాళేశ్వరం ద్వారా నీటిని ఎత్తిపోసి చెరువులు నింపి చివరి ఆయకట్టుకు నీరందించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో మాజీ ఏ ఎం సి మాజీ చైర్మన్ కాంపెల్లి హన్మండ్లు,జిల్లా మాజీ రైతు బంధు సమితి సభ్యులు ఒరుగంటి అశోక్ రావు,మాజీ ఉప సర్పంచ్ ఏడమల మల్లారెడ్డి,ఫాక్స్ ఉపాధ్యక్షుడు నవ్వ తిరుపతి,మాజీ ఎంపిటిసి గొలిలక్ష్మి గంగారెడ్డి,నాయకులు గుడ్ల పెద్దన్న,సిద్దెంకి మల్లారెడ్డి,కలకోట సత్యం,రత్నం,బోజనపు శ్రీనివాస్,కొమ్మల జలంధర్,పంగ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ గొయ్యిలో పడి మహిళకు తీవ్ర గాయాలు

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలంలోని లంబాడిపల్లి గ్రామానికి చెందిన జీల కేతవ్వ అను మహిళ తన కుమారుడితో కలిసి ద్విచక్ర వాహనంపై పండగపూట తల్లిగారింటికి బొమ్మనపల్లి గ్రామానికి పోయి తిరిగి ఇంటికి వస్తుండగా సుందరగిరిలో రోడ్డుపై ఉన్న మిషన్ భగీరథ గొయ్యి పక్కన అడ్డుగా పెట్టిన బండ రాయి తట్టుకొని కింద పడటంతో తీవ్ర గాయాలైనట్లు వారు తెలిపారు. ఈ ప్రమాదంలో కేతవ్వ రెండు కాళ్ళు విరగడంతో 108 సహాయంతో కరీంనగర్లోని ఆసుపత్రికి తరలించారు. రోడ్డుకు అతి సమీపంలో మిషన్ భగీరథ లీకేజీ వలన మరామ్మత్తు పనులు సకాలంలో చేయకపోవడం పైగా అడ్డుగా రాయిని పెట్టడం అది చీకటి సమయంలో కనిపించకపోవడంతో ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. రోడ్డుకు ఇవతలి వైపు కూడా మిషన్ భగీరథ మరో లీకేజీ మరామ్మత్తు చేసి పూర్తి స్థాయిలో పూడ్చకుండా వదిలి వేశారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ ప్రాంతంలో తరుచు మిషన్ భగీరథ లీకేజీలతో ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనా పేరుతో విధ్వంస పాలన

బుగ్గారం ప్రభాతవార్త 13 జనవరి :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గాలి పెల్లి మహేష్ బిఆర్ఎస్ కౌశిక్ రెడ్డి దాడిపై మీడియా సమావేశం ఏర్పాటు చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల గురించి ప్రశ్నించినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదాద్రి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై దాడి చేసి పార్టీ కార్యాలయంలోని ఫర్నిచర్ ధ్వంసం చేసి, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి చిత్ర పటాలను పగులగొట్టడం నీచమైన చర్యగా అభివర్ణించారు.అలాగే హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి కరీంనగర్ లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన రివ్యూ మీటింగ్ లో పాల్గొని, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ లతో పాటు,పార్టీ మారిన జగిత్యాల శాసన సభ్యులు సంజయ్ కుమార్ ఏ పార్టీకి చెందిన ఎమ్మెల్యే వొ చెప్పాలి నందుకు సమావేశం నుంచి పోలీసుల తో బయటకు పంపించి అక్రమ కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు.కాంగ్రెస్ పార్టీ పజా పాలన పేరుతో విధ్వంస పాలన చేస్తున్నాదని,హామీలపై ప్రశ్నిస్తే కేసులు పెడుతూ ప్రతిపక్షాన్ని అనగ దొక్కే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.శ్రీరామ్ సాగర్ లో పుష్కలంగా నీరు ఉన్న సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు.కెసిఆర్ కట్టించిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీళ్ళు ఎత్తిపొస్తే రైతులకు సాగునీరు అందేదని అన్నారు.ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి సంవత్సరం గడిచిన రైతు భరోసా ఇవ్వలేదని,పూర్తి స్థాయి రుణమాఫీ చేయలేదన్నారు.ఇప్పటికైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు పూర్తి స్థాయి రుణమాఫీ చేయాలని, 15000 రూ. రైతు భరోసా ఇవ్వాలని,భూమి లేని నిరుపేదలకు 12000 రూ. ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# వాకర్స్ ఆధ్వర్యంలో భోగి మంటలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని వాకర్స్ ఆధ్వర్యంలో భోగిమంటల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భోగిమంటలు వేసి ఆ మంటల చుట్టూ వాకర్స్ నృత్యాలు చేశారు. ఒకరికొకరు భోగి పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు రమేష్, రిటైర్డ్ పిడి కొన్ని రాజిరెడ్డి, భూసారపు శంకర్, ప్రభాకర్ రెడ్డి, ప్రతాప శ్రీనివాస్, విద్యానంద్, జన్నయ్య, రమేష్, కుమార్, రవీందర్, ప్రతాప రమేష్, ప్రకాష్, భాస్కర్, సదానందం, వెంకట్ రాజం, కొలిపాక శ్రీనివాస్, దశరథం తదితరులు పాల్గొన్నారు.



# కౌశిక్ రెడ్డి పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పై హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దురుసుగా ప్రవర్తించిన తీరుపై సోమవారం కాంగ్రెస్ నాయకులు హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో ఎమ్మెల్యే పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుందాగా ఉండాల్సిన ఎమ్మెల్యే దురుసుగా ప్రవర్తించడం సరికాదని అతని పై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుపతి, మండల అధ్యక్షుడు కిరణ్, హనుమాన్ దేవస్థాన చైర్మన్ కొలిపాక శంకర్, మహిళా అధ్యక్షురాలు పుష్పలత, మండల అధ్యక్షురాలు లావణ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

# 100కోట్లతో రాజన్న సత్రాన్ని నూతన హంగులతో నిర్మిస్తాం

**- రాజన్నను దర్శించుకున్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**




**వేములవాడ, ప్రభాతవార్త.**

ప్రసిద్ధపు పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో భక్తుల కొరకు 100 కోట్లతో నిత్యాన్నదాన సత్రాన్ని నూతన హంగులతో నిర్మిస్తామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకునేందుకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లతో కలిసి ఆలయంలోకి చేరుకున్న ఆయనకు అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. స్వామివారికి కోడె మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందించగా, అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ తన కుటుంబం తరుపున నిత్యాన్నదాన సత్రానికి త్వరలో 45లక్షల రూపాయలు ఇస్తానని ప్రకటించారు. రాజన్న భక్తుడిగా ఆలయ అభివృద్ధి కొరకు చిత్తశుద్ధితో కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు. నిత్య అన్నదాన సంత్రం నిర్మాణానికి సంబంధించిన పనులను ఆది శ్రీనివాస్ చూసుకుంటున్నారని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని అన్నారు. సత్రం కొరకు దాతల నుంచి 100 కోట్ల నిధిని జమా చేయాలని నిర్ణయించామన్నారు. దాతలు ఇచ్చే ప్రతి పైసా దేవాలయంలోనే చెల్లింపులు జరిగేలా ప్రణాళికలు చేస్తామని అన్నారు. అన్ని ఆలయాలలో విఐపిల దర్శనాలు ఎలా జరుగుతు న్నాయో రాజన్న ఆలయంలో కూడా అదేవిధంగా ఉంటా యని అన్నారు. రాబోయే మహా శివరాత్రి జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలి రావాలని పిలుపు నిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నిత్యాన్నదాన సత్రం నిర్మాణానికి తనవంతు 10లక్షలు ఇస్తానని ప్రకటించారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# హుజురాబాద్ పరువు తీస్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**- కాంగ్రెస్ ఇంచార్జీ ప్రణవ్ బాబు**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**



ప్రజల చేత ఎన్నుకోబడ్డ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి హుందాగా వ్యవహరించకుండా చిల్లర పనులు చేస్తు హుజురాబాద్ పరువు తీస్తున్నాడని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ జగిత్యాల ఎమ్మెల్యే, డాక్టర్ సంజయ్ కుమార్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసిన దాడిని ఖండిస్తున్నట్లు, పదేళ్లపాటు కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇలాంటి చిల్లర పనులు ఏరోజు చేయలేదని అన్నారు. పార్టీ ఫిరాయింపులపై గగ్గోలు పెట్టే ఎమ్మెల్యే తను ఏ పార్టీ నుంచి ఫిరాయించి బిఆర్ఎస్ లో చేరాడో తెలుసుకోవాలని సూచించారు. సంవత్సరం గడుస్తున్నా కౌశిక్ రెడ్డికి అధికార మదం ఇంకా తగ్గలేదని, దమ్ముంటే హుజురాబాద్ లో రాజీనామా చేసి మళ్లీ గెలవాలని సవాల్ విసిరారు. ఈ సవాల్ స్వీకరించి ఎమ్మెల్సీగా, విప్ గా ఉన్న సమయంలో హుజురాబాద్ అభివృద్ధికి ఏం చేశారో, గడిచిన సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం అభివృద్ధి చేశామో ప్రజలకు వివరించి ఎన్నికలకు పోదామని తెలిపారు. చని పోతా అంటే ఓట్లు వేసినా హుజురాబాద్ ప్రజల పరువు తీస్తున్నాడని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో హుజు రాబాద్ నుండి ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఈ ప్రాంత పరువు నిలబెట్టేలా వ్యవహరించారే తప్ప ఇలాంటి చిల్లర పనులు చేసి హుజురాబాద్ పరువు తీయలేదని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చిత్తశుద్ధిగా ఉందని, ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో ప్రజా సమస్యల వినిపించాల్సిన కౌశిక్ రెడ్డి అధికారులతో, నాయకులతో గొడవలు పెట్టుకుని హుజురాబాద్ కు రావాల్సిన నిధులను కూడా రాకుండా చేస్తున్నాడని, ఇలాంటి చర్యలు బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం సమర్థిస్తుందా....? అని ప్రశ్నించారు. హుజురాబాద్ లో గతంలో చెప్పినట్టుగా చివరి ఆయకట్టు వరకు తాము సాగునీరు అందిస్తామని, దానికి కట్టుబడి ఉన్నామని, ఇటీవలే కౌశిక్ రెడ్డి సొంత మండలమైన వీణవంక ప్రజలకు చివరి ఆయకట్టు వరకు నీరు అందించామని గుర్తు చేశారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి సోషల్ మీడియాలో హైప్ అవ్వడానికి కౌశిక్ రెడ్డి చేస్తున్న చిల్లర ప్రయత్నాలు అన్ని ప్రజలు గమనిస్తున్నారని, కౌశిక్ రెడ్డి, కేటీఆర్, హరీష్ రావు కు డ్రైవరా, లేక హుజురాబాద్ ప్రాంత ఎమ్మెల్యే నా అని ప్రశ్నించారు. కేటీఆర్, హరీష్ రావు ఇప్పటికైనా స్పందించి కౌశిక్ రెడ్డిని ఏదైనా మెంటల్ హాస్పిటల్ లో చేర్పించాలని కోరారు. బేషరతుగా తక్షణమే ఎమ్మెల్యే సంజయ్ కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## కౌశిక్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని స్పీకర్ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్కు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సోమవారం వినతి పత్రం అందజేశారు . శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని కలిసి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆదివారం కరీంనగర్ లో జరిగిన సమీక్ష సమావేశంలో జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి,సమస్యల పై చర్చించే సందర్భం లో ఎమ్మెల్యే హక్కులను భంగం కలిగించి నన్ను అడ్డుకొని, దుర్భాషలు మాట్లాడి, భౌతికంగా దాడి చేసి హక్కులకు భంగం కలిగించారని , ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు . స్పందించిన స్పీకర్ సమీక్ష సమావేశం నివేదిక తీసుకొని చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు సంజయ్ కుమార్ పేర్కొన్నారు

## ఆటల్లో గెలుపోటములు సహజం

**- ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలి**

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శాత్రజ్ పల్లిలో**

**- 1 కోటి 53 లక్షల తో సెమీ అర్బన్ హాస్పిటల్ మంజూరు**

**వేములవాడ రూరల్ ప్రభాత వార్త:**

ఆటల్లో గెలుపోటములు సహజం, ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని కలిగి





ఉండాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వేములవాడ పట్టణ పరిధిలోని శాత్రజ్ పల్లిలో జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సంఘ స్వామి యాదవ్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా జరుగుతున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి ఆహ్వానిత వాలీబాల్ పోటీల ముగింపు వేడుకలు బహుమతుల ప్రధానోత్సవంలో ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు.. వారు మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తే జీవితంలో ఎంత పెద్ద ఇబ్బందులు ఎదురైన దృఢంగా ఉంటారని పేర్కొన్నారు.. క్రీడల వల్ల మానసిక ఉల్లాశం శరీరక దృఢత్వం లభిస్తుందన్నారు. క్రీడాకారులు క్రీడల్లో పాల్గొనడానికి ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి ప్రయాణించడం వల్ల ఒక స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు.. త్వరలోనే మరిపెల్లి గ్రామంలో క్రీడాకారులకు క్రీడా మైదానం అందుబాటులోకి తీసుకువస్తానని పేర్కొన్నారు.. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రిడలపట్ల మక్కువ పెంచుకోవాలని అన్నారు..తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నారని రానున్న ఒలంపిక్ పోటీల్లో పాల్గొనడానికి రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభించడం జరుగుతుందన్నారు.. సీఎం కప్ ద్వారా క్రీడాకారులను వెలికితీసి వారికి ప్రోత్సాహం అందించడం జరుగుతుందని తెలిపారు.. కబడ్డి,వాలీబాల్ స్టేట్ మీట్ కు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. గంజాయి రహిత రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని మార్చడానికి ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు.. ప్రతిభా ఉన్న క్రీడాకారులకు ప్రభుత్వం తరుపున ప్రోత్సాహకం అందించే దిశగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు..శాత్రజ్ పల్లి గ్రామాన్ని తిరిగి గ్రామపంచాయితీ గా మార్చాలని వినతి పత్రం ఇచ్చారని మెజారిటీ ప్రజల అభిప్రాయం పరిగణలోనికి తీసుకొని ముందుకు పోతామన్నారు.. 1 కోటి 53 లక్షల తో సెమీ అర్బన్ హాస్పిటల్ శాత్రజ్ పల్లిలో మంజూరి అయ్యిదని త్వరలోనే హాస్పిటల్ ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించడం జరుతుందని అన్నారు.. మర్రిపల్లి ప్రాజెక్ట్ పనులు శరవేగంగా జారుతున్నాయని పేర్కొన్నారు.. రాజకీయాలకతీతంగా మన ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు..

## భీమారం మండలంలో అతిపెద్ద ముగ్గు

**భీమారం, ప్రభాతవార్త:**



భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలోని డాక్టర్ కట్కం నరహరి సరస్వతి అగ్రికల్చరల్ ఫామ్ హౌస్ లో ముందర అతి పెద్ద ముగ్గు వేశారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ముగ్గు భీమారం మండలంలోనే అతిపెద్ద ముగ్గు వేశారు. గత పది సంవత్సరాల క్రితం డాక్టర్ నరహరి గారి సతీమణి సరస్వతి మొదటగా ఫామ్హౌస్ ఎదురుగా ముగ్గు వేయడం ప్రారంభించారు. దానిని వారి కోడళ్ళు రాఘవి, సరిత లు ప్రతి ఏడాది సంక్రాంతికి ఒక్కరోజు ముందుగా ముగ్గు వేయడం ఆనవాయితీగా పెట్టుకున్నారు. అలాగే ఈ సంవత్సరం కూడా సోమవారం రోజున ఇలా అతిపెద్ద ముగ్గు వేయడం జరిగింది. ఈ ముగ్గును మన్నెగూడెం నుండి ధమన్నపేట మీదుగా కోరుట్ల వెళ్లే వారిని ఆ ముగ్గు మంత్రముగ్ధుల్ని చేస్తుంది. పలువురు ఇంత పెద్ద ముగ్గు వేసిన రాఘవి, సరిత లను అభినందిస్తున్నారు.

## ప్రజాసమస్యలు వెలికితీయడంలో వార్త ముందంజ

**- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



ప్రజా సమస్యలు వెలికి తీయడంలో వార్త తెలుగు జాతీయ దినపత్రిక ముందంజలో ఉన్నదని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. వార్తా జాతీయ తెలుగు దినపత్రిక జై చాలా జిల్లా క్యాలెండర్ను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో సోమవారం ఘనంగా ఆవిష్కరించారు. సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా, ప్రజా సమస్యలు వెలికితీయడంతో పాటు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ అనేక సంచలమైన కథనాలను రాస్తూ ఉన్న వార్త తెలుగు దినపత్రిక కు సాటి ఎవరు రారని పేర్కొన్నారు. కాలనుగుణంగా 10 రోజులు అవినీతి అక్రమాల పైనే కాకుండా సామాన్య ప్రజల అవసరాలకు అనుగుణంగా కథనాలు రాయడంతో పాటు వారి సమస్యలు పరిష్కరించడంలో ముందంజలో ఉండడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్త జగిత్యాల జిల్లా బ్యూరో ఇన్చార్జి ఎల్లాల రాజేందర్రెడ్డి టౌన్ రిపోర్టర్ రాజ్ కుమార్ ,అర్బన్ రిపోర్టర్ భారత్ రూరల్ రిపోర్టర్ అనిల్ గొల్లపల్లి రిపోర్టర్ తిరుపతి సారంగాపూర్ రిపోర్టర్ శ్రీనివాస్ గౌడ్ ఫోటోగ్రాఫర్ అనిల్ ,రాజేష్ తదితరు పాల్గొన్నారు